# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 28 ❖ Issue - 6 ❖ March 2021



**We congratulate**

# TANA

**on it's**

**Successful completion of**

## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

***Chowdary 'Charlie' Yalamanchili, President***

**www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com**

**(281) 444-1585 Phone • (832) 415-0333 Fax**

**4420 Cypress Creek Parkway • Houston, TX 77068**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA


A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374


# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


Volume-28 Issue-6
March 2021


*


*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com


*


The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.





*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Immediate Past President*
**Satish Vemana**
(703) 731-8367

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493


*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya**
(203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852




ముఖచిత్రం
హంపీ




Donation of Groceries & Rice Bags
15





తానా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
20

కార్మికులకు, వృద్ధులకు చీరల పంపిణీ
16





Donation of Tri-Cycles
17



హంపి
ఒక శిథిల నగరం
22

వంశీ పాలమారిన జ్ఞాపకాలు
జపం చేసుకునే జ్ఞాపకాలు
36




# ఇంకా...


Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
TANA Aadharana Donors ... 14
Ayurveda in Daily Life Session ... 19
తానా నవలల పోటీ-2021 ప్రకటన ... 33
ప్రొ॥ వెల్చేరు నారాయణరావుగారికి కేంద్ర సాహిత్య అకాడెమి ఫెలోషిప్ ప్రదానం ... 34
కొసరిపాటల కొసరాజు
- చంద్రహాస్ ... 44
కథ - మూడు కోణాలు
- ఉణుదుర్తి సుధాకర్ ... 52
టమోటో కర్రీ... కలెక్షన్లకు నో వర్రీ!
- శ్రీ అట్లూరి & జలపతి ... 61
తెలుగు సినిమా అడ్వాన్స్ బుకింగ్! ... 64



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులందరికీ శుభాకాంక్షలు!

ఇప్పుడిప్పుడే కోవిడ్ నుండి బయటపడే సూచనలు కనిపించడంలేదు. వైరస్ కొత్త రూపాంతరం మరోటి వ్యాపిస్తోందని అంటున్నారు. వ్యాక్సిన్ తీసుకోకపోతే అందరూ తీసుకోవాలి.

గత ఏడాదిగా తెలుగు సాహిత్యంలో వచ్చిన పెను మార్పు అచ్చుపత్రికలు మూతపడడం. రెండోది- అందరూ ఇంటర్నెట్ మాధ్యమం అంటే ఫేసుబుక్, ట్విట్టర్, వాట్సాప్ వంటి మాధ్యమాలను విపరీతంగా వినియోగించడం. అందరూ సాహిత్యం చదవాలన్న అభిరుచితో ఉంటారని ఆశించను కానీ, అందరూ వారి వారి అభిప్రాయాలను నిస్సంకోచంగా పంచుకుంటున్నారు.

ఒకరకంగా అంటే పరోక్షంగా నెగటివ్ సైకాలజీ ఒకటి రూపుచెందుతోంది. తమ అభిప్రాయాలని వ్యతిరేకించే వారిపట్ల తీవ్ర నిరసనా, వ్యతిరేకతా చూపడం. ఇదొక విపత్కర పరిణామం. మనకి సాహిత్యమూ, రాజకీయాలూ, సినిమాలూ అన్నీ కలగాపులగం చేసే సంస్కృతి ఒకటి తయారయ్యింది.

ఈ సందర్భంగా నాకు నచ్చిన ఒక ఇంగ్లీషు రచయిత వాక్యాలు:

‘నీ అభిప్రాయాలు నేను తిరస్కరించినా, నీ భావప్రకటనా స్వేచ్ఛని నా ప్రాణాలొగ్గయినా కాపాడతాను.’

పంచుకుంటే పదింతలవుతుంది, సంపద. మంచి వాక్యాలు కూడా మన సంపదే.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

# Vadilal

Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.



**JAYASEKHAR TALLURI**
***President***

తానాపత్రిక పత్రిక పాఠకులు, సభ్యులు, కార్యకర్తలు- అందరికీ శుభాకాంక్షలు.

దాదాపు ఏడాది క్రితం యావత్తు ప్రపంచాన్నీ అతలాకుతలం చేసింది కరోనా. ఈ మహమ్మారి నుండి పూర్తిగా బయటపడటానికి ఇంకొంచెం కాలం పట్టేలా వుంది. మీరూ, మీ కుటుంబ సభ్యులూ వ్యాక్సిన్ తీసుకుని తగు జాగ్రత్తలు పాటిస్తున్నారని ఆశిస్తున్నాను.

ఈ నెల 15వ తారీకున తానా ఎన్నికలు జరుగుతున్నాయి. తానా సభ్యులందరూ తమ ఓటు హక్కుని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాను.

ఈ ఎన్నికల సందర్భంగా తానా సభ్యుల చిరునామాలు సవరించే కార్యక్రమం చేపట్టాము. మాకు చేరిన నూతన చిరునామాలని పొందుపరిచాము.

మార్చి ముగిసిందంటేనే అమెరికా వాసులకి టాక్స్ సీజన్. తానా తరపునుండి టాక్స్ సెమినార్లు నిర్వహిస్తున్నాము.

మీరందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని నా మనవి.

తానా ఎన్నికలు ఇంకో రెండు వారాల్లో జరుగుతాయి.

ఎన్నికలలో వివిధ స్థానాల్లో పోటీ చేసేవారందరూ తమ ప్రత్యర్థులందరినీ గౌరవిస్తూ హుందాగా, స్నేహపూర్వకంగా ఈ ఎన్నికలు జరిగేలా చూడాలని మీ అందరికీ విన్నవించుకుంటున్నాను.

ఎవరు గెలిచారన్నది ముఖ్యం కాదు; తానా గౌరవమే మన ప్రధాన లక్ష్యం.

ఈ లక్ష్యాన్ని అందరూ అమలుచేస్తారని ఆశిస్తూ...

మీ
**జయ్ తాళ్లూరి**

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vemana**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*




**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Suresh Kakarla**
*Appalachian*



**Anil. C. Uppalapati**
*Capital*



**Sambaiah Dodda**
*DFW*



**Satish Chundru**
*Mid-Atlantic*



**Vijay Krishna Chilmakur**
*Midwest*




**Koteswara Rao Kandukuri**
*New England*



**Raja Kasukurthi**
*New Jersey*



**Sumanth Ramsetti**
*New York*



**Kiran Duggirala**
*North*



**Saivinodh Thotakura**
*North Central*



**Devendra R Lavu**
*North West*



**Rajanikanth Kakarla**
*Northern CA*



**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*



**Naveen Kalagara**
*Rocky Mountains*



**Kiran Gogineni**
*South East*



**Sridhar Talluri**
*South Central*



**Murali Talluri**
*South West*



**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021




**Niranjan Srungavarapu**
*Chairman*




**Ravi Mandalapu**
*Secretary*



**Sasikanth Vallepalli**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*




**Bhakta Balla**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*




**Sivaram Yarlagadda**
*Trustee*



**Viswanatha Nayunipati**
*Trustee*




**Rao Yalamanchili**
*Trustee*



**Venkata R Yarlagadda**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**

**Treasurer**

26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

PRESTIGIOUS GATED COMMUNITY BY

INDU INFRA PROJECTS

# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.




Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

Member CREDAI

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# తానా ఆదరణ

దివ్యాంగుల జీవితాల్లో ఆశాజ్యోతి
కావాలి మనందరికి ప్రేరణ



JAY TALLURI
President



NIRANJAN SRUNGAVARAPU
Foundation Chairman

SAMINENI VYAJJAIAH MEMORIAL TRUST



DISTRIBUTING BATTERY TRI-CYCLES

## TANA AADHARANA DONORS

| COLUMBUS, OH, USA | | |
|---|---|---|
| Arun Kolipaka | Kalyan Thallapaneni | Pranav Kumar |
| Ashok Ellendula | Kishore Nadella | Praveen Ankam |
| Ashoka Kamineni | Madhushalini Gulkota | Purna Irukulapati |
| Babu Maganti | Mouni Potu | Raj Verma |
| Baskar Kommalapati | Mounika & Anvesh Dodda | Rajasekhar Kokkeragadda |
| Chandra Rayala | Muralidhar Cheruvu | Rama Parthipati |
| Dustin Richardson | Nag Thikkamaneni | Ramesh Rayala |
| Geetha Tummala | Naga Deepak Bhargav | Ravi prasad Navvluri |
| Gnani Nelluri | Nagarjuna & Sridevi Chebolu | Ravi Samineni |
| Hari Uundavalli | Nagesh Surapaneni | Ravikanth Gudhe |
| Jagadish Prabhala | Nageswara Rao Lingineni | Rekha Nair |
| Vikram Prabhala | Phani Muddana | Rekha Uppuluri |
| Kali Prasad Mavuleti | Pradeep Chandanam | Pradeep Gabriel & Liya |
| **OTHER CITIES** | | |
| Narendra Gadiparthi<br>Cincinnati | Nageswara Rao Kamsani<br>Rhode Island | Rajinikanth Kakarla<br>Fremont |
| Hitesh Vadlamudi<br>Atlanta, GA | Rahul Kommineni<br>IL | Ramakanth Koya<br>Washington Dc |
| Jogeswara Rao Peddiboyina<br>Detroit | Raja Kasukurthi<br>New York | Ravi Mandalapu<br>West Chester, PA |

# Donation of Groceries to Mentally Ill Orphans




On behalf of Telugu Association of North America, groceries have been donated to Matrudevobhava Anadha Ashramam, a Home for Mentally Ill Destitute Orphans.

Thank you Dr. Gattu Giri, for all your services to these mentally challen-ged per-sons, who have nobody to take care of them and who ended up on streets, often eating food from the Trash.

Thank you TANA Foundation Chairman Niranjan Srungavarapu, Anjaiah Chowdary Lavu, Sirisha Tunuguntla, Treasurer Sateesh Vemuri and all the TANA Leadership and Committee Members for your constant encouragement and support.

This donation has been funded by Kanthi Rekha Thuta and Bindu Tadivaka.

# Donation of Rice bags to COVID affected Families




Thank you Donors for donating to "Help COVID Unemployed Deprived" fundraiser. Your donations helped the rest of the 12 'Paatabattala' families, who lost their livelihood due to the Pandemic and who have been living in debt since a year.

The families expressed their utmost gratitude to all the Donors and to TANA.

Thank you Abhimani Charitable Trust Reddy Rajagopala Naidu for planning and implementing this donation.

Thank you TANA Foundation Chairman Niranjan Srungavarapu and Treasurer Sateesh Vemuri for encouraging this Charity event.

# రోజువారి మహిళా కార్మికులకు, వృద్ధులకు చీరలు
# పేద రైతులకు పోవర్ స్ప్రేయర్లు పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్వర్యంలో న్యూజెర్సీ కో-ఆర్డినేటర్ రాజా కసుకుర్తి కృష్ణాజిల్లా నందివాడ మండలం చిన్న లింగాల గ్రామంలో రోజు వారీ మహిళా కార్మికులకు, వృద్ధులకు చీరలు, తిను బండారములు పంపిణీ చేశారు. గ్రామంలో ఇద్దరు పేద రైతులకు పోవర్ స్ప్రేయర్లు గ్రామ అదర్శ రైతు తుమ్మల మోహనరావు చేతుల మీదుగా అందజేశారు. గ్రామ అదర్శరైతు తుమ్మల మోహనరావు తానా చేస్తున్న వివిధ సేవాకార్యక్రమాలని కొనియాడారు. ❀









# TANA Aadharana Donating Battery Operated Tri-cycle in East Godavari Dist.




TANA-Aadharana, we thank our donors Satya Pallam Raju Bandaru, Liya, and Madhushalini. Donated battery operated Tri-Cycle in Amalapuram (Vanapalli, Kothapet Mandal, east Godavari) on 26th March 2021. Coordinator Ravi Samineni, Foundation Trustee.



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613




# Ayurveda in Daily Life Session by Manju Kolli


Ayurveda is the way of living. The word Ayurveda consists of 2 parts 'Ayush' and "Veda". TANA organized an informative webinar to create awareness on Ayurveda and its benefits. New Jersey Regional Coordinator Raja Kasukurthi and North West Regional Coordinator Devender Lavu organized and coordinated this helpful session for the community.

This session was one-of-a-kind webinars to bring our ancient way of living Ayurveda into our daily lives. This talk was mainly about how Ayurveda benefits in day-to-day life.

Manju Kolli is a perfect blend of allopathic and ayurvedic background. In this webinar, she was able to explain the necessary concepts in common man terms so application becomes easy.

Also, Manju Kolli covered some simple techniques that can be incorporated immediately and explained about the difference between Ayurvedic and Allopathic approaches to common conditions like diabetes; hypertension; hypercholesterolemia etc.



# తానా ప్రపంచ మహిళా దినోత్సవం






ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ మహిళదినోత్సవం పురస్కరించుకుని మార్చ్ 13, 2021 అంతర్జాల వేదికపై ప్రముఖులతో సమావేశాన్ని నిర్వహించింది. ఈ లోకం స్త్రీ త్యాగాల మీదనే నిర్మించబడినదని, నిద్రాణంగా ఉన్న జాతిని కదిలించే శక్తి స్వరూపం మహిళయని కొనియాడారు ప్రస్తుత తానా అధ్యక్షులు జయ్ తాళ్లూరి.

గుడిలోని బొమ్మ కన్నా అమ్మ ఎంతో గొప్పదని ప్రశంసిస్తూ జీవితంలో అత్యంత ఉన్నత శిఖరాలను సాధించిన మహిళలను పేరు పేరున కొనియాడారు. ఎన్నో పద్యాలూ, సూక్తులు చెబుతూ ఎంతో స్ఫూర్తి దాయకంగా ప్రసంగించారు. తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ మనిషి జీవితమంతా స్త్రీతో అమ్మగా, అక్కగా, చెల్లిగా, తనయగా అన్నివిధాలా ముడిపడి ఉందని చెప్పారు.





వారి తర్వాత మాట్లాడిన తానా ఫౌండేషన్ చైర్మన్ నిరంజన్ శృంగవరపు మహిళలను సృష్టికర్తలుగా ప్రస్తుతించారు. పురుషులకు సమాజంలో పరిమితమైన పాత్ర ఉంటుందని, మహిళల పాత్ర బహుముఖీనమైనదని, వారి ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. ఆ తర్వాత ఈ కార్యక్రమ నిర్వాహకురాలు తానా ఉమెన్స్ కోఆర్డినేటర్ శ్రీమతి శిరీష తూనుగుంట్ల మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రకటించిన థీమ్ గురించి చెప్పారు. స్త్రీ గురించి చలం చెప్పిన మాటల్ని ఉటంకిస్తూ మహిళలు నిరాశలో కూరుకుపోకుండా వ్యతిరేక పరిస్థితులు ఎన్ని ఉన్నా ముందుకుసాగాలని ఉత్తేజ భరితంగా మాట్లాడారు.

ఉత్సవాలకు ఒక ముఖ్య అతిథిగా హాజరైన ఐపిఎస్ ఆఫీసర్ శ్రీమతి సరిత తన ప్రసంగం ప్రారంభంలోనే తానా చేస్తున్న సేవల్ని ఎంతో కొనియాడారు.

తెలుగుభాషను మర్చిపోకుండా, ఎంతో అద్భుతంగా ప్రసంగించిన జయ్ తాళ్లూరిగారిని, శిరీష తూనుగుంట్లగారిని అభినందించారు. 1908 సంవత్సరంలో సమానత్వం కోసం మొదలైన, మహిళల ప్రస్థానం ఇప్పుడు కేవలం సమానత్వంతో ఆగిపోకుండా న్యాయకత్వం కోసం కొనసాగుతున్నదన్నారు. భ్రూణహత్యలు, బాలికల బలవన్మరణాలు, ఆడ పిల్లల పట్ల వివక్షత, బాల్యవివాహాలు, వితంతువుల





పట్ల కాఠిన్యం, సతీ సహగమనంలాంటి దోషాల నుండి నెమ్మదిగా విముక్తమై, పురుషులతో సమానంగా నేలపై, నింగిలోన, జలాల లోతుల్లో, శిఖరాల అంచుల్లో విజయాలు సాధించిన అనేకమంది మహిళల వీరగాథలు వింటున్నాం. అయితే ఈ ప్రస్థానం ఇంకా ముందుకు వెళ్లాలని, మహిళలు ధైర్యంగా, ఆత్మస్థైర్యంతో ఉండటానికి 5 సూచనలు చెప్పారు. ఆ తర్వాత జస్టిస్ శ్రీమతి టి. రజని తన ఉపన్యాసంలో మహిళలు ఎంతో సాధించారు. ఎన్నో రంగాలలో పురుషులతో సమానంగా ఉన్నారనే స్టీరియో టైపు మాటలు పక్కనపెట్టి చూస్తే ఒక సగటు మహిళ పరిస్థితి, ఏ మాత్రం మారలేదని చెప్పారు. మహిళల పట్ల సమాజానికి ఉండే అనేకమైన దృక్పథాలని ఆమె సోదాహరణంగా వివరించారు. 'ఆడదానికి ఆడదే శత్రువు' అని అంటారు. కానీ అది ఎంత మాత్రం నిజం కాదని, అత్తకోడళ్లు రెండు వర్గాలకు ప్రతినిధులు తప్ప ఇద్దరు వ్యక్తులు కాదన్నారు. అలాగే మహిళల్ని దేవతలతో సమానంచేసి మహిళను ఉన్నతీకరిస్తారు తప్ప సమాన హోదా ఇవ్వరు. స్త్రీకి కావాల్సింది సమానత్వం కానీ, దైవత్వం కాదన్నారు. ఆడది ముందు పుట్టి అసూయ తర్వాత పుట్టిందన్న నానుడిని ఆమె అంగీకరించకుండా, అసూయ అన్నది మానవ లక్షణమే తప్ప స్త్రీలకు ప్రత్యేకమైన గుణం కాదన్నారు. మహిళలకు సంపూర్ణమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాలంటే సమాజంలోని ఇతర జాడ్యాలు అంతరించిపోవాలని, అందుకొరకు మహిళ లందరూ కృషి చేయాలన్నారు. జస్టిస్ రజని తన ఉపన్యాసంలో ప్రస్తావించిన అనేక అంశాలు క్రొత్త కోణాల్ని మహిళలోకం ముందు ఉంచాయనడంలో సందేహంలేదు.

సుప్రసిద్ధ చెస్ క్రీడాకారిణి హారిక ద్రోణవల్లి మహిళలు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొందడానికి అనేక అవకాశాలున్నాయని, వాటిని వినియోగించుకోడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని తనతోపాటు నిర్వహించిన తానా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ తాళ్లూరి, దేవ్ లావు, సుమంత్ రామిశెట్టి, మురళి తాళ్లూరి మరియు మహిళా కార్యవర్గ సభ్యులైన లక్ష్మి దేవినేని, మాధురి, దీపిక, పద్మజ, నిషా, ఉమా, బిందు, మాధవి, శైలజ, శిరీష, పద్మ, సుప్రియ, ప్రియా గొప్పగా నిర్వహించినందుకు శిరీష తూనుగుంట్లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరించిన సాహిత్యకి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమానికి చివరిలో జరిపిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకుల్ని ఎంతో అలరించాయి.



* వంశీ





# హంపి
# ఒక శిథిల నగరం

అతను నిన్న మధ్యాహ్నమే వచ్చాడట బెంగుళూర్నించి. పేరు శివార్జున్.

"మీరు స్నానాలు చేసి వచ్చేస్తే బయల్దేరదాం" అన్నాడు.

మేమంతా ప్రియదర్శిని హోటల్లోకెళ్ళి స్నానాలవీ కానిచ్చి తయారయ్యి బయటికొచ్చేసరికి గంట పట్టింది.

"బ్రేక్‌ఫాస్ట్ ఎక్కడ?" అన్నాడు రఘు.

"ఈ టౌను మొత్తం మీద శాన్‌బాగ్ ఒక్కటే మంచి హోటలు" అని డ్రైవరు నరసింహ పక్కసీటులో కూర్చుని "పోనియ్ రూటు చెప్తాను" అన్నాడు శివార్జున్.





స్వీట్‌బాత్ కారాబాత్ తిని కాఫీ తాగుతుంటే న్యూస్‌పేపరు తెచ్చిస్తూ "ఈ ఊళ్లో తెలుగువాళ్లు బాగానే వున్నారు. ఈ చుట్టుపక్కల తెలుగువాళ్ల కేంప్‌లు బాగానే ఉన్నాయి" అన్నాడు శివార్జున్.

"కేంప్‌లేంటి?" అర్థం కాలేదు మాతో పాటొచ్చిన స్టిల్ కెమెరామెన్ మున్నాకి.

"అదే సార్... గోదావరి జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ చవగ్గా దొరికే పొలాలు కొనుక్కుని సాగుచేస్తా, దగ్గర్లోనే ఒక ఇల్లు కట్టుకుంటారు. కొన్నాళ్లకి వీళ్లలా వచ్చిన వాళ్ల ఇళ్లు పక్కపక్కనే జేరతాయి. దాంతో ఒక గ్రామం తయారవుద్ది. అలా తయారైన ఆ చిన్న చిన్న గ్రామాల్ని కేంప్‌లని పిలుస్తారు. అంతేకాదు... ఆ ప్రాంతానికి మొట్టమొదట వచ్చిన మనిషి పేరే ఆ కేంప్‌కి పెడతారు. నాకు తెల్సి ఈ ఏరియాలో వెంకటేశ్వర కేంప్ చాలా పెద్దది... వెనకటికెప్పుడో వెంకట్రావో వెంకటేశ్వరెడ్డో అక్కడికొచ్చి మొట్టమొదట ఇల్లు కట్టుకుని వుంటాడు... టైమయింది బయల్దేరదామా?" అని లేచాడు.

హాస్పేట టౌన్ దాటి ఇంకా కొన్ని చిన్న చిన్న గ్రామాలు దాటి కమలాపురం వచ్చేసరికి రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఒక మనిషిని చూసి బండాపమన్నాడు శివార్జున్.

బక్కపల్చగా ఉన్న ఆ మనిషి వెలిసిపోయిన చిన్న గళ్లషర్టూ, లూజు టెరికాటన్ పాంటూ, కాళ్లకు రంగు వెలిసిన బ్రౌన్ కలర్ కేన్వాస్ బూట్లు వేసుకున్నాడు. చేతిలో వాకీటాకీ ఉంది.

"ఇతని పేరు యూసఫ్... ఆర్కియలాజికల్ డిపార్ట్‌మెంట్లో పనిచేస్తాడు. మనలాంటి వాళ్లొచ్చినప్పుడు గైడుగా హెల్ప్ చేస్తాడు. మనం కొంచెం పే చెయ్యాలి మరి. ఇక్కడ చాలామంది గైడ్లున్నారు. అయితే మన యూసఫ్‌భాయి సీనియర్" అన్నాడు శివార్జున్.

"అవును సార్. ఇరవై తొమ్మిదేళ్లనించీ ఇదే పని నాకు" అని మా బండెక్కిన యూసఫ్ "ముందు మనం మాల్యంత టెంపుల్‌కెళ్లి స్వామి దర్శనం చేసుకుని ఇక తక్కిన ప్రాంతాలు చూద్దాం..." అన్నాడు.

ఒక ముస్లిం హిందూ దేవుణ్ణి 'దర్శనం చేసుకుందాం' అంటుంటే చాలా ఆనందమేసింది మాకు.

"అలాగే" అన్నాం.

కంప్లి అనే ఊరు వెళ్లే రూట్లో తిన్నగా వెళ్తోంది మా బండి. లెఫ్ట్‌కి రైట్‌కి అంటూ డైరెక్షన్స్ ఇస్తూ వెనక్కి తిరిగి మమ్మల్ని చూస్తూ "మొత్తం హంపీ విజయనగర సామ్రాజ్యం ముప్పై ఆరు కిలోమీటర్లు సార్" అన్నాడు యూసఫ్‌భాయి.



మా రూటుకి ఎడం పక్కన కొండమీద పురాతన మైన దేవాలయాలు చాలా కనిపించాయి. అలా కొంత దూరం వెళ్లేక ఒక కొండమీది దేవాలయాన్ని చూపించి "మనం వెళ్లాల్సింది ఆ కొండపైకే. దారి ఉంది. లెఫ్ట్... లెఫ్ట్‌కి కట్ చెయ్యి" అన్నాడు యూసఫ్‌బాయి.

కళ్లు చెదిరిపోయేలాగున్నాయి లోపలి కట్టడాలు. చాలా పురాతనమైన గుళ్లు. జంట రంగ మంటపాలు. గర్భగుడిలో సీతా రామలక్ష్మణులూ వారి ముందు ఆంజనేయస్వామి. మండపంలో మైకు పట్టుకుని మంత్రం పఠిస్తున్నాడొక బాలభక్తుడు. గన్నేరు చెట్టు వెనక నించి మమ్మల్ని చూసి పూజారి వచ్చాడు.

హారతీ, తీర్థం ఇస్తే ఇత్తడి పళ్లెంలో డబ్బులేశాం.

మాతోపాటు తీర్థం తీసుకున్న యూసఫ్‌బాయి కళ్లు మూసుకుని దేవుడికి నమస్కారం చేసుకుని బయటికొచ్చేక పూజారికేసి చూస్తూ "వీళ్లంతా నార్త్ నించి వస్తారు సార్... కొన్నాళ్లుండి వెళ్లిపోతారు..." అంటూ ముందుకెళ్లిన యూసఫ్‌భాయి జంట రంగ మంటపాల్ని చూపించి, దేవాలయం వెనక మెట్ల పైకెక్కితే ఒక పెద్ద బండమీద కట్టిన శివాలయాన్ని చూపించాడు. ఆ ఆలయం చుట్టూ ఉన్న బొమ్మలు సగానికి పైగా జీర్ణమయిపోయి ఉన్నాయి. పక్కనే ఉన్న ఆంజనేయస్వామి గుడి పైకెక్కడానికి మెట్లు న్నాయి. అటెళ్లితే పెద్ద బండ చీలిపోయి ఉంది. దానికి రెండు పక్కలా చాలా శివలింగాలున్నాయి.

"శ్రీరాముడు తన బాణంతో ఈ బండ చీల్చా డని స్థలపురాణం సార్" అన్నాడు యూసఫ్.

క్వాలిస్ మాల్యంత రంగనాథస్వామి కొండ దిగుతుంటే "మిమ్మల్నిప్పుడు విజయ విఠల దేవాల యానికి తీసుకెళ్తున్నాను సార్... అయితే హంపీలో శిల్ప సంపదకి మూడు దేవాలయాల గురించి ముందు చెప్పాలి. అందులో మొదటిది మనం చూడబోయే విఠల దేవాలయం. ఆ దేవాలయంలో శ్రీకృష్ణదేవ రాయలు విగ్రహాన్ని చూపిస్తాను సార్," అన్నాడు.

"నిజమా?" అన్నాడు మున్నా.

"ఆముక్తమాల్యద గాకుండా ఇంకా ఏంటి కృష్ణ దేవరాయలు రాసినవి" అనడిగేడు రఘు.

"జాంబవతీ కళ్యాణం, ఇంకా ఏవన్నా ఉన్నా యేమో నాకు తెలీదు" అన్నాన్నేను.

శ్రీకృష్ణదేవరాయలు గురించి చెప్పడం మొద లెట్టాడు యూసఫ్‌భాయి. "తుళు వంశపు రాజైన వీర నరసింహరాయలు కేవలం నాలుగేళ్లు మటుకే రాజ్యాన్ని పరిపాలించి ఆకస్మికంగా కన్నుమూశాడు. తర్వాత క్రీస్తుశకం 1509 ఆగస్టు ఎనిమిదవ తేదీన అంటే కృష్ణాష్టమినాడు శ్రీకృష్ణదేవరాయలుకి కిరీటం తగిలించారు. ఆ పట్టాభిషేకంనాటికి ఆయన వయసు కేవలం ఇరవై నాలుగు సంవత్సరాలే. సాధారణమైన ఎత్తు. పెద్దకళ్లతో అందంగానే ఉండేవాడటగానీ ముఖం మీద మట్టుకు మశూచి మచ్చలుండేవంట..."

భీముడి ద్వారం దాటిన తర్వాత కొండల్నీ గుట్టల్నీ లోయల్ని చిన్నచిన్న ప్రాచీన దేవాలయాల్ని, ఇప్పుడు శిథిలం కాగా మిగిలిన శిలాతోరణాల్ని దాటు కుంటూపోతున్న మా వాహనం విఠల్ టెంపుల్ ముందాగింది. ఆ దేవాలయం పరిసర ప్రాంతాల్లో వందలమంది కూలీలు చెల్లాచెదురైన ఆనాటి రాళ్లనీ రప్పల్నీ అవి పూర్వమున్న ప్రదేశాలకి చేరుస్తున్నారు. వాళ్ల మధ్యలో క్రేన్లూ, ప్రొక్లయిన్లూ పని చేస్తున్నాయి. ఎక్కడికక్కడ ఆర్కియలాజికల్ సర్వే ఉద్యోగులు.

ఎందుకనడిగాడు రఘు. "రాత్రిపూట లోపల చేసిన లైటింగ్ చాలా బాగుంటది సార్" అన్నాడు యూసఫ్‌భాయ్.

అతను చెప్పినట్టే క్వాలిస్ లెఫ్ట్‌కి తిప్పి ముందుకు పోనిచ్చిన నరసింహ యూసఫ్ ఆపమన్నచోట ఆపేడు. ఎడాపెడా గోడలు లేని పెద్ద ద్వారం. దాని పేరు రాజ తులాభారమట.

"ముందు లోపలికి పదండి. అక్కడ్నించి చెప్ప కొస్తాను" అని నడుచుకుంటూ వెళ్తున్న అతన్ని ఫాలో అయ్యాం.

"రండి" అని వెనక్కి తీసుకొచ్చి ఒక పెద్ద ద్వారం దగ్గరాగి "దీన్ని రాజతులాభారం అంటారు. నవమి నాడు ఇక్కడ అంటే ఈ ఆర్చికి ఒక త్రాసు కట్టి ఒకపక్క రాజుగారు కూర్చుని ఇంకోపక్క ఆయన బరువుకి సరిపడే వజ్రాలూ వైఢూర్యాలూ తూనిక వేసి వాటిని పేద సాదలకి పంచిపెట్టేవారంట" అన్నాడు.

"చాలా బాగుందే" అన్నాడు రఘు.

"అయితే వీటికి సరైన ఆధారాలు లేవు సార్... రండి మరి పురందరదాసు మంటపానికెళదాం" అనేసి ముందుకు నడిచాడు.

కొంచెం ముందుకెళ్లి దిగువకి నడిస్తే ఉధృతంగా వీస్తుంది గాలి. మెల్లగా ప్రవహిస్తున్న తుంగభద్రా నది పాయకి అంచున రాతిస్తంభాలతో నిర్మించిన ఆ మంటపం లోపల పురందరదాసు విగ్రహం. దణ్ణం పెట్టుకున్నాం ఆ వాగ్గేయకారుడికి. నదిపాయకి అవతల ఏదో ఊరుంది. అక్కడ కొండలమీద చాలా కట్టడాలు కనిపించాయి. పురందర దాసు మండపం దగ్గర కాస్సేపు కూర్చున్నాక లేచి ముందుకి నడుస్తున్న యూసఫ్‌భాయిని ఫాలో అయ్యాం. విఠల్ టెంపుల్ దగ్గరకొచ్చేసరికి చాలామంది యాత్రికులు కనిపించారు. ముఖ్యంగా ఫారినర్స్. అందరి చేతుల్లోనూ డిజిటల్ కెమెరాలున్నాయి. కూడా గైడ్లున్నారు.

లోపలికెళ్లడానికి టిక్కెట్లు కొనాలంటే డబ్బులిచ్చాం శివార్జున్‌కి. విఠల్ టెంపుల్ నాలుగు మూలలా గాలిగోపురాలున్నాయి. వాటిలో రెండు మూసేశారు. మూడొంతులు కూలిపోయిన తూర్పువేపు గోపురం లోంచి లోపలికెళ్లిన మాకు మొట్టమొదటిగా ఏకశిలా రథం కనిపించింది. విజయ విఠలస్వామి దేవాలయం గర్భగుడిలో దేవుడు లేడు. కళాత్మకమైన ఆలయం ముందరి భాగం, ఫలూజ, కళ్యాణ మండపం, నూరు కాళ్ల మండపం, సరిగమలు పలికే స్తంభాలు, తబలా శబ్దాలు వినిపించే స్తంభాలూ ఉన్నాయి. ఇంకా పక్షులూ, లతలూ, తూడుల్తో ఉన్న తామరపూలూ, రాజహంసలూ, యోగాసన భంగిమలూ, నీటి పక్షులూ, ముందు కాళ్లు పైకెత్తి నిలబడ్డ గుర్రాలూ... చూస్తున్న మాకు కంటిరెప్పలు ముయ్యడానికి వీల్లేకుండా ఉందా శిల్పసంపద. ఏమూలకెళ్లినా ఆనాటి శిల్పాలే.

"శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం చూపిస్తానన్నావు కదా యూసఫ్‌భాయ్?" అనడిగితే రండి అని మండపంలోకి తీసుకెళ్లి ఒక రాతిస్తంభం మీద ముందు కాళ్లు పైకెత్తి నిలబడ్డ గుర్రం మీద కూర్చుని ఉన్న రాయలవార్ని చూపించాడు.

ఆ విగ్రహాన్నే రెప్పార్పకుండా చూస్తుంటే "లంచ్ టైమయింది సార్" అన్నాడు శివార్జున్. మధ్యాహ్న భోజనం ఎక్కడా అంటే "హంపీలో చేద్దాం" అన్నాడు యూసఫ్‌భాయి. మార్గ మధ్యంలో చాలా శిథిలాల్ని చూస్తూ హంపి వచ్చాం. విరూపాక్షుడి ఆలయ గోపురానికి ఎడాపెడా రకరకాల షాపులు. ఒకనాటి రాజవీధి, జనం ఫారినర్స్‌తో నిండిపోయి ఉంది ఆ వీధంతా. "భోజనం చేశాక వెనక్కెళ్లి ఉగ్ర నరసింహుడి దగ్గర్నుంచీ ఒకోటీ చూసుకుంటూ చివర్లో ఇక్కడికొచ్చి ఆలయం లోపలి కెళ్లేసరికి సాయంత్రమవుద్ది రండి" అని ఒక హోటలులోకి తీసుకెళ్లాడు.

కన్నడం వాళ్లు నాన్‌వెజ్ ఫుడ్స్ తక్కువగా తింటారు. ఒక చిన్న హోటల్లో బిసిబెళాబాత్ తిన్నాం. ఇది బలే టేస్టు. రకరకాల కూర గాయలు, పప్పు, నెయ్యి, బియ్యంతో చేసే ఈ బిసిబెళాబాత్ తిని మజ్జిగ తాగాక క్వాలిస్ వెనక్కి తిప్పమన్నాడు యూసఫ్.

ఒక కిలోమీటరు ప్రయాణం చేశాక ఎడాపెడా పొలాలున్న సన్నటి తారురోడ్డు మీద బండి ఆపమని





మమ్మల్ని దింపి తనతో పాటు తీసుకెళ్లాడు. కొబ్బరి తోటలూ, అరటి తోటలూ, కోసేసిన పంటపొలాలూ దాటుకుంటూ గైడు యూసఫ్‌భాయి వెళ్తుంటే అతని వెనక మేం కూడా వెళ్తున్నాం. కొంతదూరం వెళ్లేక పచ్చటి అరటితోట మధ్యలో ఉంది ఉగ్రనరసింహ స్వామి విగ్రహం.

"ఇది హంపీలో ఉన్న విగ్రహాలన్నింటిలోకీ పెద్దది. ఎత్తు సుమారు 22 అడుగులు. ఆ రోజుల్లో ఒక బ్రాహ్మణ శిల్పి చెక్కేడంట దీన్ని. ఇప్పుడు ఈ పొలం ఎవరో రైతుది. ఈ విగ్రహం మట్టుకి మా డిపార్ట్‌మెంట్ ప్రాపర్టీ" అంటూ విగ్రహానికి బాగా దగ్గరికెళ్లి "'అంతా ఉగ్రనరసింహ అంటారుగాని... ఈయన లక్ష్మీనరసింహం. శత్రువులు పగలగొట్టిన లక్ష్మీదేవి విగ్రహం చూడండి స్వామి వారి తొడమీద" అన్నాడు యూసఫ్‌భాయి.

తను చెప్పింది కరెక్టే అనిపించింది.

వచ్చేటప్పుడు మేం సరిగా చూళ్లేదుగానీ కారు ఆపిన సన్నటి తారురోడ్డుకి ఎడాపెడా ఉన్న రెండు దుకాణాల్లో హంపీలో ఉన్న శిల్పాల మినియేచర్లు అమ్ముతున్నారు. అమ్మేవాళ్లంతా తమిళం వాళ్లు. రఘు చిన్నసైజులో ఉన్న ఏకశిలారథం బొమ్మ కొన్నాడు. ఆ బొమ్మల్ని అమ్మే మనిషి దగ్గరికెళ్లి "ఇవన్నీ ఎక్కడ చెక్కుతారు?" అని తమిళంలో అడిగితే "మహాబలి పురంలో..." అన్నాడా మనిషి.

క్వాలిస్ వెనక్కి తిరిగి బయల్దేరి దారికి ఎడం పక్కనున్న కృష్ణ దేవాలయం ముందాగింది.

ఒక కుర్రాడు ఆంజనేయస్వామి వేషం వేసుకుని అడుక్కుంటుంటే నైకాన్ డిజిటల్ కెమెరాతో దిగిన ఒక ఇటాలియన్ ఆ కుర్రాడ్ని ఫొటోలు తీసుకుంటున్నాడు. ఫారిన్ టూరిస్టు ఎక్కువ ఇస్తాడన్న ఆశతో రకరకాల భంగిమలిస్తున్నాడు ఆ కుర్రాడు. లాస్ట్‌లో యాభై రూపాయలిచ్చి ఆటోలో వెళ్లిపోయాడా ఇటలీ మనిషి. ఇంకో ఫారినర్ అరటిపళ్లు కొని అక్కడున్న రెండు ఆవులకి పెడుతున్నాడు. కొందరు కుర్రాళ్లు హంపి ఫొటోలూ, స్థల పురాణం పుస్తకాలూ అమ్ముతున్నారు. అదంతా చూస్తూ కృష్ణ దేవాలయం లోపలికెళ్లాం.

నాలుగు పక్కలా ఉన్న గాలిగోపురాలు మూడొం తులకి పైగా కూలిపోయాయి. మూడు వందల ఇరవై అడుగుల పొడుగూ, రెండు వందల అడుగుల వెడల్పూ గల ఆ దేవాలయంలో బాలకృష్ణుడి విగ్రహం ఉదయగిరి నుంచి తెప్పించి గర్భగుడిలో ప్రతిష్టించా రంట ఆనాడు. ఇప్పుడా విగ్రహం మద్రాసు మ్యూజి యంలో ఉన్నదట.

దేవాలయం మంటపంలోపల ఒకటే గబ్బిళాల వాసన. చీకటిగా ఉన్న గర్భగుడిలో ఒక కుక్కపిల్లల్ని కంది. మమ్మల్ని చూసి పెద్దగా మొరిగేసరికి ఇది గ్యారంటీగా కరుస్తుంది అనుకుని బయటికొచ్చేశాం. గోడలమీద శ్రీకృష్ణుడి జీవితచరిత్ర చెక్కేరు. ఆవరణ లో చిన్నచిన్న గుళ్లు చాలా ఉన్నాయి. కాని ఏ గుడి లోపలా మూలవిరాట్టు లేడు. ఆ ప్రాంతమంతా తిరిగిన మాకు గుడికి ఎదురుగా ఉన్న ఒక కోనేరు, దాని మధ్యలో ఉన్న చిన్న మంటపం కనిపిస్తే అక్కడి కెళ్లేం. బెంగుళూరు యూనివర్సిటీ నుంచి వచ్చిన ఏభై మంది స్టూడెంట్స్ ఆ ప్రాంతమంతా క్లీన్ చేస్తున్నారు.

అదంతా చూసుకుని వెనక్కి తిరిగిన మేమంతా ఇరుకు రోడ్డు మీద ఆగివున్న క్వాలిస్ ఎక్కి కృష్ణా టెంపుల్ దాటి చిన్న అప్ ఎక్కి కొంచెం ముందుకెళ్లేక రోడ్డుకి ఎడంపక్కన బండి ఆపితే విశాలమైన మైదానం

మధ్యలో రాతి స్తంభాలతో నిండిన ఒక మంటపం మధ్యలో ఉన్నాడు కడలికాళు గణపతి. ఎత్తు పద్దెనిమిదడుగులు. ఆయన ముందు కాసేపు కూర్చుని అక్కడ్నించి పైకి చూస్తే జైనుల గుళ్లు కనిపించాయి. పైకి లేచాం. ఇందాక బిసిబెళాబాత్ తిన్న ఆ చిన్న హోటలు దాటుకుంటూ హంపీ రాజవీధిలో కొచ్చాం.

విరూపాక్ష దేవాలయానికి ఎడంపక్కనించే జైన్ టెంపుల్స్ ఉన్న కొండెక్కుతుంటే చిన్న పోస్టాఫీసు. పాత కాలంనాటి బోర్డులు. ఆ పాతకాలం ఇంటి వీధికి చిక్కగా పాకిన అవేవో లతలు, పొదులు. ఆర్కే నారాయణ్ మాల్గుడి డేస్ కథల్లో పోస్టాఫీసు గుర్తొచ్చింది. ఫోటో తియ్యమందాం అని వెనక్కి తిరిగితే స్టిల్ ఫొటోగ్రాఫర్ మున్నా దూరంగా ఉన్న విరూపాక్షుడి గుడి గాలి గోపురం మీదున్న బూతు బొమ్మల్ని కేప్చర్ చెయ్యడంలో లీనమయిపోయి ఉన్నాడు.

నెమ్మదిగా నడుస్తూ పైకెక్కుతుంటే "టీ వేస్తే ఎలాగుంటుంది" అన్నాడు రఘు.

కిందికొచ్చి టీ తాగి కొండపైకి ఎక్కాం.

ఏ పక్కకి చూసినా కట్టడాలే. పొద్దుట్నుంచి మేం చూసిన ఆర్కిటెక్చర్ ఇక్కడలేదు. మొత్తం మారిపోయింది. గుళ్లమీద బొమ్మలకి బదులు పలకలున్నాయి. అయితే ఏ గుళ్లోనూ దేవుడులేడు. ఎక్కడికక్కడ ఫారినర్స్. షార్ట్స్, టీషర్ట్స్ వేసుకుని నడుస్తున్న ఒక మనిషిని పలకరించి ఎక్కడ్నించి వస్తున్నారంటే 'బల్గేరియా' అని నవ్వేసి వెళ్లిపోయేడు. కెమెరాలు తగిలించుకున్న ఇద్దరు ఆడాళ్లని ఆపితే 'జర్మనీ' అని పొడిగా చెప్పారు.

బాగా పైకెక్కాం. కొండమీద పచ్చటి పసిరి నీటిలో చిన్న కోనేరుంది. చాలా చిన్న కోనేరది. చెప్పాలంటే చిన్నగుంట, దాంట్లో నిలవనీరు. దానికి ఆనుకుని చిన్న గుడి. ఆ గుడి మెట్లమీద కూర్చున్న పూజారి. పై మెట్లమీద కుంకుమ బొట్లతో బక్కపల్చటి ఫారినర్. వాళ్లందర్నీ ఫోటోలు తీస్తున్నాడు స్టిల్ ఫొటోగ్రాఫర్ మున్నా. కాసేపు బయటికెళ్లొచ్చిన యూసఫ్ భాయి చాలా డిఫరెంట్‌గా ఉన్న జైన్ టెంపుల్స్ చరిత్ర చెప్పడం మొదలుపెట్టాడు.

మేం వింటున్నాం. స్టిల్ ఫొటోగ్రాఫర్ మున్నాకి ఆ కొండమీంచి విరూపాక్ష దేవాలయం ఏరియల్ వ్యూ అద్భుతం అనిపించడంతో దాన్ని ఎక్స్‌పోజ్ చేసే పనిలోనే ఉన్నాడు. గాలి చల్లగా వీస్తోంది. చతికిలబడిపోయిన మా దగ్గరకొచ్చిన శివార్జున్ విరూపాక్ష దేవాలయం చూసొస్తే ఈరోజు కార్యక్రమం పూర్తయినట్టు సార్" అంటూ కాస్త దూరంగా వాకీటాకీలో మాటాడ్తూ బీడీ కాలుస్తున్న యూసఫ్‌ని "బ్రని... బ్రని..." అని పిలిచేడు కన్నడంలో.

కిందికి దిగుతుంటే కేశవమూర్తి అనే పోలీసు పరిచయమయ్యాడు. అతని సొంతూరు బళ్లారట. సిన్మా హీరో శ్రీకాంత్ క్లాస్‌మేటంట. చాలా ప్రశాంతంగా నవ్వుతూ కనిపించిన అతను ఈ పోలీసు ఉజ్జోగానికి పనికిరాడనిపించింది. "ఇదేమాట చాలామంది అంటుంటారు సార్" అన్నాడు.

కిందికి దిగాక ఒక ఏంటిక్ షాపు దగ్గరికి తీసుకెళ్లాడు కేశవమూర్తి. మన ఇండియన్ కల్చర్‌కి సంబంధించిన ప్రాచీన వస్తువులన్నీ అమ్ముతున్న షాపది. షాపు ఓనరు తమిళవాడు. వస్తువు అసలు ఖరీదు పావలా అయితే రూపాయి పావలా చెప్తున్నాడు.



ముందుకు నడుచుకుంటూ వెళ్తున్న మాకు నూట అరవై అయిదు అడుగుల ఎత్తు (పై భాగం) ఇరవై అడుగుల (కింది భాగం) వెడల్పుగల విరూపాక్ష దేవాలయ గోపురం దర్శనమిచ్చింది. మహాద్వారం లోంచి మహాప్రాంగణంలోకెళ్లేం. నూట ముప్పై అడుగుల పొడుగు ఆ గోపురం.

లోపలికెళ్తుంటే ఎడంపక్కనున్న శాలలో ఏనుగుని కట్టేశారు. దానికి నామాలు పెట్టి ఓం అన్న అక్ష రం రాశారు. వెళ్తూ వస్తున్న భక్తులతో నిండి ఉంది ఆలయం. హంపి గుళ్ల మొత్తంలో ఇప్పటికీ భక్తుల్తో పూజలు అందుకుంటున్న ఒకే ఒక్క ఆలయం ఈ విరూపా క్షాలయం. పూజారులు కర్నూలు దగ్గరున్న చిన్నగ్రామం నుంచి వచ్చారట. మమ్మల్ని చాలా ఆప్యా యంగా పలకరించారు. దేవాలయం వెనుకభాగం నుంచి పైకి ఎక్కడానికి మెట్లున్నాయి. చీకటి. పైకి వెళ్లి ఆలయం వెనక నున్న చిన్న రంధ్రంలోంచి బయటకు చూస్తే గోపురం నీడ తలకిందులుగా కనిపి స్తుంది. ఆ విచిత్రాన్ని చూపిస్తున్న యూసఫ్ భాయితో 'పిన్ హోల్ కెమెరా అంటే ఇదే గదా' అనేసి చాలా సింపుల్‌గా అన్నాను.

"మీరన్నది నిజమే. ఆనాడు వాళ్లకీ ఆలోచన రావడం గొప్ప ఆలోచన గదా సార్" అన్నాడు మున్నా.

బయటికొచ్చేక "మాతంగ పర్వతం దగ్గరకెళ్దామా సార్?" అడిగేడు యూసఫ్‌భాయి.

"పొద్దుపోదూ?" అన్నాడు శివార్జున్.

"కరక్టే. ఇవాళ్టికి చాలు. హోస్పేట వెళ్లిపోదాం" అన్నాడు.

బండ్లో ఎక్కేక 'రేపు చాలా ఎర్లీగా బిఫోర్ సన్ రైజ్ బయల్దేరి వచ్చేస్తాం. నువ్వు ఇవ్వాళ్టిలాగే రోడ్డు పక్కన వెయిట్ చెయ్యి" అని యూసఫ్‌తో అన్నాడు శివార్జున్.

కమలాపురంలో అతన్ని దింపి హోస్పేట వెళ్లి పోయాం.

మర్నాడు అయిదు గంటలకే రెడీ అయిపోయి వ్యానెక్కి "కాఫీలు తాగుదాం పదండి శాన్‌బాగ్‌కి" అన్నాను.

"శాన్‌బాగ్ అప్పుడే తెరవరు సార్... బస్టాండు దగ్గర ఒక ఉడిపి హోటలుంది. హోటల్ గణేష్ అను కుంటాను. పదండి అక్కడికి" అన్నాడు శివార్జున్.



ఉడిపి హోటలు దగ్గర మా వ్యాన్ ఆగేసరికి హోటల్ యజమాని మంత్రాలయం రాఘవేంద్ర స్వామికి పూజ చేసుకుంటున్నాడు. పంచె తప్ప చొక్కా లేదాయనకి.

వేం కాఫీ ఆర్డర్ చెప్పేసరికి 'అయిదు నిమిషాలు ఆగాలి' అంటుండగా ఒక దూడని వెంట బెట్టుకుని వచ్చిన ఆవు సరాసరి హోటల్ లోపలికొచ్చేసి ఆ హోటలంతా కలతిరుగుతూ అక్కడ పళ్లాల్లో ఉన్న టిఫిన్లేం ముట్టుకోకుండా కిచెన్‌లోకెళ్లింది. దాని వెనకాలే దూడ... అలా తిరిగి కేష్‌కౌంటర్ దగ్గరకొచ్చి ఆగాయి. యజమాని దాని ముఖానికి పసుపుకుంకం రాసి పూజ చేసి ఇడ్లీ, పూరి పళ్లెంలో తెచ్చి పెట్టాడు. వాటిని తినేసిన ఆ ఆవూదూడా ఆ చీకట్లో వెళ్లి పోయాయి. ఆ తర్వాత ఆ సప్లయర్ మాకు కాఫీలు తెస్తే ఏంటిదని అడిగాం.

ప్రతిరోజూ ఇదే టైముకొచ్చి వెళ్లిపోతాయట ఆ తల్లీపిల్లా. అవి వచ్చి తినందే యజమాని వ్యాపారం మొదలెట్టాడంట. క్వాలిస్ కమలాపురం వచ్చేటప్పటికి పూర్తిగా తెల్లారింది. రోడ్డు పక్కన నవ్వుతూ నిలబడి ఉన్న యూసఫ్‌భాయి ఆగిన మా బండిలోకి ఎక్కి కుడి పక్కనుంచి పోనిమ్మన్నాడు. కమలాపురం ఊళ్లోంచి ఆర్కియలాజికల్ సర్వే వాళ్ల మ్యూజియంనీ, ఊరి మధ్యలో నిండుగా పారుతున్న తుంగభద్ర కాలువని దాటుకుంటూ ముందుకెళ్లి ఎడం పక్కనున్న కోదండ రామాలయం దగ్గరాగింది బండి.

డెబ్బై అడుగుల ఎత్తున్న ఆ దేవాలయం చుట్టూ వెల్‌వెట్ లాన్ పెరిగి ఉంది. రకరకాల రంగుల పూల మొక్కలు. లోపల సీతారామలక్ష్మణుల విగ్రహాలు ఒకే రాతితో చెక్కి ఉన్నాయి. ఈ దేవాలయాన్ని అరవీడు వంశపు చిక్క వెంకటపతిరాయలు కట్టించారట.

లోపలికి తీసుకెళ్లేడు మమ్మల్ని.

విశాలమైన గుడిలోపలంతా నిశ్శబ్దం. ఏభై అయిదేళ్ల వయసున్న ఒకాయన షార్ట్సూ, టీషర్టూ వేసు కుని లోపల వాక్ చేస్తున్నాడు. ఆయన ఇంతకు ముందు హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియంలో చేసొచ్చాడట. చాలాసేపు మాట్లాడిన ఆయన ఈ గుడి



మెయిన్ లైన్లో లేకపోవడం వల్ల టూరిస్టులు చాలా తక్కువమంది వస్తారు అనేసి ప్రతిరోజూ వెనకాల మంటపంలో ఒక ముప్పై నిమిషాలు ప్రాణాయామం చేసుకోవడం అలవాటు నాకు అని చెప్పి వెళ్లి పోయాడు.

గుడి లోపలంతా తిరిగి బయటికొచ్చేసరికి ఎనిమిది గంటలు దాటింది. కమలాపురంలోనే చిన్న ఉడిపి హోటలుంటే అందులోకెళ్లాం. మంచులా నిండి పోయినట్టు అగరొత్తుల పొగ.

కమలాపురం నుంచి ఎడంపక్కనున్న రోడ్డు వైపు తిరిగి కొంత దూరమెళితే కుడి పక్క నుంది రాణిగారి స్నానాల గృహం. క్వీన్స్‌బాత్ అని పిలుస్తారట. హిందువుల పద్ధతులూ, ముస్లిమ్స్ స్టయిలూ కలగలిపి కట్టిన చాలా అందమైన కట్టడం అది. స్విమ్మింగ్‌పూల్ ఒక గోళాకారంలో ఉంది. కిందికి దిగడానికి మెట్లు న్నాయి. అందులోకి నీళ్లు రావడానికీ పోవడానికీ ఆ కాలంలోనే వాళ్లు చేసిన ఏర్పాట్లు చూస్తుంటే చాలా ఆశ్చర్యమేసింది.

అక్కడ్నుంచి బయల్దేరి ఎలిఫెంట్ స్టేబిల్స్ దగ్గర కెళ్లాం. కుడిపక్క విశాల మైదానంలో ఆ గజశాల ఎడం పక్క రాతిగోడల్లోపల లోటస్ మహల్. మధ్యలో ఉన్న చెట్ల కింద సిగరెట్లూ, బీడీలూ, బఠాణీలూ, వేరు శనగ్కాయలు అమ్మే దుకాణాలూ, ఒక కొబ్బరి బొండాల దుకాణం ఉన్నాయి. మామూలు యాత్రికుల మధ్యలో ముగ్గురు ఫారినర్స్ కెమెరాలు వేసుకుని సైకిళ్ల మీద తిరుగుతూ కనిపించారు. యు.కె. నుంచి వచ్చిన ఆడవాళ్ల ముందు నడుస్తున్న గైడ్లు చాలా వివరంగా చెప్తున్నారు. రాజుగారి పట్టపు ఏనుగులు కట్టడానికి నిర్మించబడింది. ఆ గజశాల మొత్తం పదకొండు ఏనుగుల్ని కట్టడానికి సౌకర్యంగా ఉంది. ఆ గజశాలంతా కలతిరిగి అక్కడ్నించి ఎత్త

యిన కోటగోడల మధ్య చిన్న దారిలోంచి లోపలి కెళితే విశాలంగా పెంచుతున్న లాన్ మధ్యలో ఉంది లోటస్ మహల్. దానికేసింది గులాబిరంగా అనిపించేలా మెరుస్తోంది. ఆ మహలు పైకి వెళ్లడానికి మెట్లున్నాయి. కానీ, మేం ఎక్కబోతుంటే కుదర దన్నారు అక్కడి ఉద్యోగులు. ఈ లోటస్ మహల్ కథేంటి అని యూసఫ్‌భాయిని అడిగితే ఆ కాలంలో రాణిగారు ఆ మహల్లోకొచ్చినప్పుడు చుట్టూ నీళ్లని పైకి చిమ్మేలా ఏర్పాటుచేసేవారట. దాంతో వీస్తున్న గాలిలో ఈ నీటి చల్లదనం ఏసీలా ఫీలయ్యేవారట. ఆ రాజ వంశీకులంతా విశ్రాంతి తీసుకోవడానికి ఈ మహల్లోకే వచ్చేవారట. ఇలా చెప్పుకుంటూపోయాడు యూసఫ్. చాలా చల్లగా ఉన్న ఆ మహల్ దగ్గర్లో ఉన్న వేపచెట్టు కింద చాలాసేపు కూర్చుండిపోయాం. ఆ మహలుకి దూరంగా ఉన్న వాచ్ టవర్‌ని గోడల బయట లెఫ్ట్‌లో లాన్ మధ్యలో ఉన్న కమాండర్ హాల్‌ని ఫోటోలు తీయడానికి శివార్జున్‌తో పాటెళ్లిన మున్నా తిరిగి వచ్చేసరికి గంటపైనే పట్టింది.

"బ్లాక్‌స్టెప్డ్ టాంకూ, దసరాదిబ్బలవైపు వెళ్దామా సార్?" అని కదిలేడు యూసఫ్.

అవశేషాలన్నీ లోపలున్నాయంట. మెట్లెక్కి పైకెళ్లాలి. చాలామంది కూలీలు రాళ్లెత్తుతున్నారు. వాళ్ల మధ్యలో కలతిరుగుతున్న ఆర్కియలాజికల్ సర్వే ఉద్యోగులు. వాళ్ల పక్కనుంచి వెళ్తున్న యాత్రికులు. ఇటుపక్క చూస్తే చల్లని నీడనిచ్చే పెద్ద పెద్ద చెట్ల కింద పెద్ద కుండ ముందు పెట్టుకుని మజ్జిగ అమ్మే మనిషి. వాడికి కాస్త దూరంలో ఒగ్గాణి అమ్మే బండివాడు. ఎక్స్‌కర్షన్‌కి వచ్చిన స్కూలు పిల్లల బస్సులూ, విదేశీయుల గుంపును దింపిన ఇంకో బస్సు చాలా సందడిగా ఉంది వాతావరణం. పసుపు రంగులో ఉన్న ఆ ఒగ్గాణిని చూసి ఇదేంటి అని రఘు అడిగితే శివార్జున్ చెప్పాడు మరమరాల్తో చేస్తారట.

"గంగావతిలో ఫేమస్ ఇది. బేల్‌పూరీ టైపు. అయితే ఈ ఒగ్గాణి టేస్టు వేరు. నంజుకోవడానికి ప్లేటు ఒగ్గాణితో పాటు రెండు మిరపకాయ బజ్జీలు కూడా ఇస్తారు" అన్నాడు.

"ఇవ్వాళ ఇదే లంచ్ అనుకుని ఈ ఒగ్గాణి తినేసి వాడి కుండలో మజ్జిగ తాగేస్తేనో...?" అన్నాడు రఘు.

"చాలా బాగుంటుంది... లేకపోతే ఇప్పుడు లంచ్‌కోసం హంపీ వెళ్లాలేమో మనం. ఏంటి యూసఫ్ భాయ్?" అంటే ఓనర్ అన్నాడతను.

అలాగే ఆ చెట్లకింద మా లంచ్ పూర్తిచేసుకుని రాళ్లగుట్టల మధ్యలో నడుచుకుంటూ ముందుకెళ్లి మెట్లెక్కి లోపలికెళ్లాం.

లోపలికెళితే ఎడంపక్కనుందా దిబ్బ. రాతితో కట్టిన పెద్ద వేదిక అది. దాన్ని మహానవమి దిబ్బ అంటారట. ఎత్తు ఇరవై రెండు అడుగులుంది. ఎనభై అడుగుల పొడుగు, ఎనభై అడుగుల వెడల్పుతో చాలా విశాలంగా ఉన్న ఆ వేదిక రకరకాల శిల్పాలు చూస్తూ ముప్పై అయిదు మెట్లూ ఎక్కి పైకి చేరుకోవచ్చు. పై నుంచి చూస్తే శిథిలమైన హంపి విజయనగర సామ్రాజ్యాన్ని చాలా వరకు చూడచ్చు. ఆ దిబ్బకి వెనక నుంచి కూడా మెట్లున్నాయి. బహుశా రాయలవారు ఈ వెనక నుంచే ఎక్కి పైకొచ్చేవారేమో. దిగేటప్పుడు అటు దిగాం.

మహానవమి దిబ్బకి కాస్త దూరంలో నల్లటి రాళ్లతో ఒక కొలను కనిపించింది. చాలా అందంగా ఉందది. దిగువలో పసిరినీరుకి దగ్గరగా వెళ్లాలంటే ఇరవై అయిదు మెట్లు దిగాలి. మధ్యలో ఆగి కూర్చోడానికి వెడల్పాటి అయిదు పెద్ద మెట్లున్నాయి. అందులోకి నీళ్లు వెళ్లడానికి పొడుగాటి రాతి కాల్వలు





తయారుచేశారు ఆరోజుల్లో. ఇప్పటికీ ఉందా కాలవ. ఆ బ్లాక్ సెప్డ్ టాంక్, దాని చుట్టుపక్కలున్న ఇంకొన్ని అవశేషాల్ని చూస్తుంటే "సార్... హజారరామ టెంపుల్ కట బయల్దేరదామా?" అన్నాడు శివార్జున్.

పదమన్నాం. బండి వెళ్తుంటే బయటకి తొంగి చూసిన స్టిల్ ఫొటోగ్రాఫర్ మున్నా "లోటస్ మహల్‌కెళ్లే దారి కదా ఇది" అన్నాడు.

"ఔను సార్... ఔను. లెఫ్టులో ఆపండి సార్" అని ఆ దేవాలయం లోపలికి తీసుకెళ్లాడు యూసఫ్. లోపలికెళ్లి చూస్తుంటే నల్లటి మృదువైన రాతి స్తంభాలు, వాటిమీద చాలా మైన్యూట్ డిటెయిల్డ్ బొమ్మలు చెక్కి ఉన్నాయి.

"ఇంత నునుపైన రాయి హంపీ శిల్పాల్లో ఎక్కడా చూళ్లే కదా సార్?" అన్నాడు శివార్జున్.

"అవును... ఇది వరంగల్ నుంచి తెప్పించిన రాయంట సార్" అన్నాడు యూసఫ్‌భాయ్.

రామాయణమంతా చెక్కి ఉంది. ఇంకా దశావ తారాలు అస్పష్టంగా కనిపిస్తున్న చుట్టూ ఉన్న గోడల మీద హిందూ దేవతల విగ్రహాలు చాలా ఉన్నాయి.

"ఈ దేవాలయంలోనే సార్ ఈ మధ్య జాకీచాన్ సినిమా షూటింగ్ చేసింది. అతన్తో నేను ఫొటో తీయించుకున్నాను సార్" అంటూ ఇంకా ఏదేదో చెప్పుకుంటూ పోతున్న యూసఫ్ భాయితో "మరి ఇన్ని చూపిస్తున్నావు గదా శ్రీకృష్ణదేవరాయలు వారి అంతః పురం చూపించవేంటి?" అన్నాడు డ్రైవరు నరసింహ.

"తెల్సి అడిగారో తెలీక అడిగేరోగానీ బాగా అడిగారు సార్" అన్నాడు యూసఫ్.

"బాగా అడగడమేంటి?" అన్నాడు మున్నా.

"రాయలువారి అంతఃపురం ఈ ఆలయం పక్కనే ఉండేదట సార్... అయితే అదిప్పుడులేదు. ఆ స్థలం మటుకి చూపించగలను" అని కదిలాడు ముందుకి.

హజారరామ టెంపుల్ గోడ అవతల ఎన్నో ఎకరాల పెద్ద ఖాళీ స్థలాన్ని చూపించి "అదే సార్ ఆనాడు శ్రీకృష్ణదేవరాయలవారి అంతఃపురం ఉన్న ప్రదేశం. అయితే సార్ ఆ అంతఃపురం నిర్మాణం చాలా పార్టు చెక్కతో కట్టడం జరిగిందట. వందల ఏళ్లు గడిచి నయ్యి కదండీ. పాడైపోగా మిగిలింది ఎప్పుడో మంటల్లో కాలిపోయిందట" అన్నాడు.

రాజదర్బారు లోపల చాలా మనోహరంగా ఉండేదట. కిటికీల్లోంచి గాలి ఎప్పుడూ వస్తూనే ఉండేది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం దాకా వెలుతురు ఆ దర్బారులోనే ఉండేదట. రక రకాల నృత్య ప్రదర్శనలూ, కవి సమ్మేళనాలు లాంటివి నిత్యం జరిగేవట. వైష్ణవుడైన శ్రీకృష్ణదేవ రాయలు హిందూ, ముస్లిం, క్రైస్తవులు అందర్నీ ఆహ్వానించి ఆదరంగా గుండెలకి హత్తుకునేవాడట.

ఐతే... ఆ చరిత్రంతా జరిగింది ఇక్కడేనా... శ్రీకృష్ణదేవరాయలు వారు ఆముక్తమాల్యద రాసిందీ, సర్వు లకీ సత్కార్యాలు చేసిందీ, విజ్ఞులకి విందు లిచ్చిందీ ఇక్కడేనా... వారి వంశంలో తర్వాతి రాజులు పోయిందీ, మహారాణులు పారిపోయిందీ ఇక్కడ్నిం చేనా అనుకుంటున్న మేం ఆనాటి అంతఃపుర ఛాయలు అందమైన కోట శకలాలూ మచ్చుకైనా కనిపించని ఆ రాళ్లమీద చవుడు నేలని చూస్తూ అలా ఉండిపోయాం... అలా చాలాసేపుండిపోయాం.

తెలుగునాడి సౌజన్యంతో

# Enjoy Araku Boomi Instant Coffee

- **Arabica Beans from Araku Valley**
- **Award Winning Beans**
- **Quality Highly Ranked by Specialty Coffee Association**
- **No Chicory. 100% Pure Coffee**
- **Tastes like Filter Coffee**

**Available at your local Indian stores.**

araku
boomi
instant
coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

# తానా నవలల పోటీ - 2021

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017లో తానా నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎంపికైన ***శప్తభూమి, నీల, ఒంటరి,*** 2019 పోటీలో బహుమతి మొత్తం రెండు లక్షలు గెలుచుకొన్న **కొండపొలం** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్ధతకు ఈ పోటీల వల్ల కొంత సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎంపిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు తప్పనిసరిగా స్పష్టమైన చేతివ్రాతతో కాని, డిటిపి చేసికాని పంపాలి.
- డిటిపి చేసిన నవలలను **2021tananovel@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పై ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్ర న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా పూర్తి బహుమతి తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎంపికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**
- **2019లో బహుమతి పొందినవారు ఈ పోటీలో పాల్గొనరాదు.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 15 ఏప్రిల్ 2021**

---

*రచనలు పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి–2,**
**'ఎ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్–500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**040–2970 1939**
**Email: 2021tananovel@gmail.com**

**జయశేఖర్ తాళ్లూరి**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు

# ప్రొ॥ వెల్చేరు నారాయణరావుకు

## సాహిత్య అకాడెమి అత్యున్నత పురస్కారం ఆనరరీ ఫెలోషిప్ ప్రదానం




27 మార్చి 2021 తెలుగుభాషని, సాహిత్యపు ఔన్నత్యాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అత్యున్నత పురస్కారం అందుకున్న రోజు. కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం ఆనరరీ ఫెలోషిప్ అందుకున్న తొలి భారతీయ సంతతి వ్యక్తి ప్రొఫెసర్ వెల్చేరు నారాయణరావు.

ఆరోజు సాయంత్రం 6 గంటలకు విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియం ప్రముఖ సాహితీవేత్తలతో, ఆహుతులతో కిటకిటలాడిపోయింది. ప్రొ॥ వెల్చేరు నారాయణరావుగారి మీద గౌరవంతోను, ఆయన చేసిన కృషికి అభినందనలు తెలియజేయడానికి అనేకమంది హాజరయిన సభ అది. సాహిత్య అకాడెమి కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు సభికులకు స్వాగతం పలుకుతూ నారాయణరావుగారిని వేదిక మీదకు ఆహ్వానించారు. అకాడెమి ఉపాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత మాధవ్ కౌషిక్‌గారు, సాహిత్య అకాడెమి తెలుగు బోర్డు కన్వీనర్, ప్రముఖ కవి కె. శివారెడ్డిగారు, వక్తలు బి. తిరుపతిరావు, వకుళాభరణం రాజగోపాల్‌గార్లు వేదిక నలంకరించారు.

కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సాహిత్య అకాడెమి అందించే పురస్కారాల్లో ఇది అత్యున్నతమైనదని, భారతీయ భాషలకు సేవ చేసిన విదేశీయులకిచ్చే పురస్కారమని, పురస్కార విశిష్టతను తెలియజేశారు. అనంతరం ఆయన సైటేషన్ చదవగా, పురస్కార జ్ఞాపికను అకాడెమి ఉపాధ్యక్షులు మాధవ్ కౌషిక్ ప్రదానం చేసి, ఇది తన అదృష్టమన్నారు.

ఆ తరువాత నారాయణరావు సాహితీకృషిని, మూర్తిమత్వాన్ని బి. తిరుపతిరావు సోదాహరణంగా వివరించారు. భారతదేశపు ప్రాంతీయ భాషలను చిన్న చూపు చూసే ప్రాచ్యదేశాలకు ఆ భాషల్లో ఉన్న సాహిత్యపు ఔన్నత్యాన్ని తెలియజెప్పినవాడుగా నారాయణరావు చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. కళాపూర్ణోదయం, బసవ పురాణం, పారిజాతాపహరణం, కన్యాశుల్కం వంటి రచనల ప్రత్యేకతను వివరించడమే కాకుండా, వాటికి వారు రాసిన చివరి మాటలు ఎంతో విలువైనవని అన్నారు.

డేవిడ్ షుల్మన్, సంజయ్ సుబ్రహ్మణ్యంలతో కలిసి నారాయణరావు రాసిన 'టెక్చుర్స్ ఆఫ్ టైమ్స్' పుస్తకం విశిష్టతని వకుళాభరణం రాజగోపాల్ తెలియజేసి, ఆంగ్లేయుల ప్రభావం వల్ల వచ్చినది మాత్రమే ఆధునికత కాదని నారాయణరావు తన వ్యాసాల ద్వారా రుజువు చేసిన సంగతిని గుర్తు చేశారు.

అనంతరం వెల్చేరు నారాయణరావు తనకు ఈ అత్యున్నత పురస్కారం ఇవ్వటం పట్ల కృతజ్ఞతలు తెలియజేసారు. కె. శివారెడ్డి వందన సమర్పణ చేసారు.

# *The Citation...*

**Prof. Velcheru Narayana Rao** is undoubtedly one of the most prominent literary scholars of our time. Narayana Rao was born in Ambakhandi, a small village near Srikakulam on 14th July, 1931. He taught Telugu Literature at Sir CR Reddy College, Eluru for almost two decades. His Ph.D Thesis, Structure of Literary Revolutions in Telugu, first published in 1978, is even today considered a groundbreaking work in its scope as it opened a new framework for literary analysis.

During most of the 19th and early 20th centuries, the Western World's interest in India was confined to philosophy, religion and Sanskrit Studies. The wealth of literature in all other Indian Languages was parked in a corner under the term 'vernaculars'. The rich Oral Traditions did not even get any serious scholastic interest. It is only during the middle of 20th century that Indian Literatures, and other Indian Language studies gained some attention. It is in this context that Narayana Rao's contribution made its impact. Narayana Rao collaborated with A. K. Ramajunan, David Shulman, Sanjay Subrahmanyam various other reputed scholars and literary minds producing an extraordinary body of work spanning Oral Traditions, Classical Literature, Cultural Studies and Textual Scholarship.


Narayana Rao, along with David Shulman, and others translated more than 20 classical and modern literary works of Telugu Literature - starting with the work of 11th century poet Nannaya, he translated several classical telugu poetic works including Allasani Peddana's Manucaritramu, Pingali Surana's Kalapurnodayamu, Palkuriki Somanatha's Basava Puranamu, and (the forthcoming) Parijatapaharanamu of Nandi Timmana. His translations of Gurajada Apparao's Kanyasulkamu, Viswanatha Satyanarayana's novellas, and the short stories of Chaganti Somayajulu are notable 20th century literary works. Along with these he has also translated and published anthologies of classical and modern poetry into English. Perhaps never in the history of Indian literature was such an extensive body of literature spanning a thousand years, has been translated by one person.

we are fortunate to have an intellectual scholar who produces a significant body of analytical work. Sometimes we are blessed with a poet taking us on a leap of faith of imagination. But rarely, if ever, we have a poet and an intellectual in one person. Narayanarao is one such rare phenomenon.

His contribution to Indian Literature is colossal and multi-dimensional. Undoubtedly it will engage and inspire many future generations of scholars, intellectuals, authors and historians. Today Sahitya Academy celebrates this unique genius and his contribution by conferring on him its highest honour - the honorary fellowship of the Academy.

*(Parts of the citation)*


# *... and his acceptance*



In my own humble way I tried to suggest that the concept of an author and the text and the idea of literature in the Indian tradition are very different from what is known in the western tradition. I tried to present as best as I can that the author in the Indian tradition does not exist outside the text that goes with his/her name. When the way the book is understood by the reader changes and the author changes with it. In Indian tradition biography of the author is what the Western tradition dismisses as a legend. If the readers read the text with a new meaning, a new biography of the author is created. What are dismissed as legends are the true biographies of authors.

I am honored and humbled by the way Sahitya Akademi recognized me. The Akademi is the highest institution that generates, supports, and encourages new thinking about literatures all over India. And now by taking me as one of the fellows Sahitya Akademi has given me a position that I would strive to deserve. This gives me a new strength to continue my work with confidence. I humbly accept this honor with gratitude to all the members of the Akademi, especially its president.


వంశీ
రాయబారి జ్ఞాపకాలు



# జపం చేసుకునే జ్ఞాపకాలు

మొదటిసారి అరకు గురించి ఎప్పుడు విన్నారు?

అరకు గురించి మొదటి ఏ పుస్తకం చదివేరు?...

ఇంటర్వ్యూ టైపులో ఆ గోపరాజు రాధాకృష్ణ నన్నడుగుతుంటే ఏవీ గుర్తుకురాలేదుగానీ తరవాత అరకులోయలో కూలిన *శిఖరం*, హిమజ్వాల... ఇలాగ చాలా గుర్తుకొచ్చినియ్యి. అన్నిటికంటే ముఖ్యంగా మొన్నామధ్య చనిపోయిన నాయుని కృష్ణమూర్తి అరకు బ్యాక్‌డ్రాప్‌లో చదివి నాకు చెప్పిన ఒక నవల రాతప్రతి బాగా గుర్తొచ్చింది.

ఒకటి మట్టుకి చాలా బాగా గుర్తు. చదివి ఎలా ఊహించేసుకున్నానో చూశాకా అచ్చం అలాగే వున్న ప్రదేశం అరకు. చూడకముందు నేను ఎలా ఊహించుకున్నానో చూసేకా అలాగే వున్న మనిషి చెలం... ఈ రెండు విషయాల గురించి ఎప్పుడు, ఎవరు ఎలా అడిగినా ఇదే చెపుతాను... ఇలాగే చెపుతాను...

చెలం... అరకు... అంతే!

*

తెల్లవారుజాము నాలుగవుతుంది.

రెడీ అయిపోయిన నేను రాత్రి స్టే చేసిన డాల్ఫిన్ హోటల్నించి, విశాఖపట్నం రైల్వేస్టేషన్‌కి బయల్దేరేను కార్లో!

ఇంకాసేపట్లో ప్రయాణం చెయ్యబోయే కిరండోలు పాసింజర్ని తల్చుకుంటేనే తెలియని తన్మయత్వం.

ఆ నవంబర్ చలికాలంనాటి ఆ ఆరకు జ్ఞాపకాలు... నా ముఖంనిండా పదమూడు పెట్రామాక్స్ లైట్ల వెలుగులు...

నాతో ప్రయాణం చెయ్యడానికి స్టేషన్‌కొచ్చిన హరి స్టార్ మేకర్ సత్యానంద్‌గారి స్టూడెంట్. ఏ పనైనా ఇట్టే చేసుకురాగల చాకచక్యం గల మనిషి.

"నువ్వేం అవస్థలు పడతావో నాకు తెలీదు హరీ! మనమెళ్లే రైల్లో కిటికీ దగ్గర సీటు కావాలి నాకు," అన్నాను.

నవ్వేసిన ఆ హరి, "మీరు అడగాలేగానీ ఇంజను డ్రైవర్ పక్కన కూచోపెడతాను సార్," అంటా ఇంకా ఏంటేంటో మాటాడ్తున్న ఆ హరి మాటలు వింటుంటే 1980 నవంబర్లో



మొదటిసారి ఇదే వైజాగ్ స్టేషన్నించి ఇంజన్ డ్రైవర్ పక్కన నిలబడి చేసిన ఆ ప్రయాణం గుర్తుకొస్తుంది.

జేగంటలు సినిమా పాటలు షూటింగ్. నిర్మాత మురారిగారు తీసుకెళ్తే వెళ్లేను.

ఆ ఎక్స్‌పీరియన్స్‌ని జన్మలో ఎప్పుడూ మర్చిపోడం కుదరదు. ఎందుకంటే ఇంజన్లో నిలబడి మా మీద కొచ్చేస్తున్న ఆ దండకారణ్యం అందాల్ని చూస్తూ ప్రయాణం. ఆ ఇంజన్ డ్రైవర్‌గారు, మమ్మల్ని తీసుకెళ్తున్న డాక్టర్ తంబుగారి క్లాస్‌మేటంట. ఆ అడివి లోంచి కొండల్ని దొలిచిన సొరంగాల్లోంచీ వేసినా రైలు మార్గంలో రైలు బండెళ్తుంటే ఆ అనుభూతినే రాగంలో పాడుకుంటూ పోవాలి?

ఆ డ్రైవర్ జాన్సన్‌తో మాటాడ్తున్న తంబుగారి పక్కనే ప్రొడ్యూసర్‌గారు, డైరెక్టర్ సింగీతం శ్రీనివాస రావుగారు, డీఓపీ ఎస్. గోపాలరెడ్డిగారితోపాటు నేనూ.

ఆ సినిమాకి సంగీతం చేసిన మహదేవన్‌గారి అద్భుతమైన పాటలు... ముఖ్యంగా వందనాలు వందనాలు వలపుల హరిచందనాలు... దాన్నే పాడుకుంటూ ఆ నేచర్ని చూస్తుంటే పుట్టుకొస్తున్న ఫీలింగ్స్ గురించీ చెప్పుకుంటూ పోవాలంటే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి భాష కావాలి నాకు.

రెడ్ సిగ్నల్ పడ్డంతో గార్డుగారు వాకీటాకీలో మాటాడ్డంతో ఇంజన్ స్లో చేసిన జాన్సన్ చిమిడిపల్లి అనే ఆ చిన్ని స్టేషన్లో ఆపేసేరు.

"ఏవయిందిరా?" అన్నారు తంబుగారు.

"ఈ లైన్లో ఎప్పుడూ వచ్చే ప్రొబ్లమేరా," అన్నాడు జాన్సన్‌గారు.

"ఏంటీ?"

"థర్టీ ఒన్ బి అనే టన్నెల్ దగ్గర పట్టా మీదకి రాళ్లు తోసేసినియ్యంట కోతులు."

"మరిప్పుడేం చెయ్యాలి?"

"ఐఒడబ్ల్యు వర్క్ స్టాఫ్ వచ్చి ఆ రాళ్లు తీసేదాకా మన రైలు ముందుకి కదల్దు."

"ఎక్కడ్నించి రావాలి వాళ్లు?"

"అరకునించి..."

"ఎంత టైమ్ పట్టొచ్చురా?"

"ఒక పూట వేసుకో..."

వాళ్ల మాటలు విన్న మేమంతా కిందికి దిగి ఆ చిమిడిపల్లి స్టేషన్‌వేపు నడుస్తుంటే పగటి చలి... ఏ పక్కకి చూసినా అందాలే. ఆకుపచ్చటి అందాలు. వెతుక్కుని చూసుకోవాలిగానీ పచ్చరంగుకి ఎన్ని షేడ్స్ వుంటాయో అన్నీ వున్నాయీ అందాల అరణ్యంలో. ఒక్క అల్లరి చేసే కోతుల కిచకిచలు తప్ప ఇంకే చప్పుడూ వినబడ్డంలేదు.

'భళేగా ఆగిపోయిందీ రైలుబండి' అనుకుంటూ ఇంతకుముందెప్పుడూ చూడనంత ఆ చిన్ని చిమిడి పల్లి స్టేషన్లోకెళ్లేటప్పటికి ఆదరంగా చూస్తూ ఎదురొచ్చాడా స్టేషన్ మేష్టారు. ఆయన పేరు తగుళ్ల నాగ రాజశర్మ. చిత్తూరు ప్రాంతమంట. మాతో ఆయనెంత ఆప్యాయంగా ఎంత రుచిగా మాటాడేరో అంతే రుచికరమైన బ్రాహ్మణ భోజనం పెట్టించేరు భార్య రేవతి గారితో. అంత గొప్ప భోజనం అంతకుముందు తిన్న దాఖలాల్లేవు.

డ్రైవరు జాన్సనూ, తంబూ ఆ స్టేషన్ మేష్టారు శర్మగారితో మాటాడ్తుంటే ఆ చుట్టుపక్కలంతా కల తిరుగుతున్న నాకు పండగే పండగ. ఎప్పటికీ మర్చిపోలేని ఒక ఆకుపచ్చని పండగ.

కారు విశాఖపట్నం స్టేషన్ ముందాగేటప్పటికి జ్ఞాపకాల్లోంచి బయటికొచ్చేను.

*

నేనూహించుకున్న పాసింజర్ కాదది. ఆ కంపార్ట్‌మెంట్‌కి ఊచల కిటికీకి బదులు పెద్దపెద్ద బ్లాక్ ఫిల్మ్ కోటెడ్ అద్దాలు... బయటి ప్రకృతి ఏ మాత్రం కనిపించదింక. అరణ్యంలో ఆ గాలి లోపలికి రాకుండా ఏసీ. చాలా చిరాకుపడిపోతున్న నా దగ్గరకొచ్చిన ఆ హరి విండో సీటు సంపాదించేనన్నాడు.

బయల్దేరిన ఆ రైల్లో కూర్చున్నానుగానీ ఆనాటి అనుభూతిలో అయిదువందలో వంతు కూడా లేదు.

మల్లివీడు, కొత్తవలస, శృంగవరపు కోట స్టేషన్లు దాటుకుంటూ ఘాటీ ఎక్కడానికి ముందు తగిలే బొడ్డవర అన్న స్టేషన్లో ఆగిపోయింది రైలు.

ఇదేంటీ అనుకుంటున్న నా దగ్గరకొచ్చిన హరి, "కదల్డానికి టైము పడద్దంట. ఎలక్ట్రిక్ లైన్లో ఏదో ప్రాబ్లమంట," అన్నాడు.

ఆ రోజుల్లో జర్నీ చేసినప్పుడొచ్చిన కోతులు

రాళ్లు తోసేసిన ప్రాబ్లమ్‌ని తల్చుకుంటూ బయట కొస్తుంటే , "ఈ వూళ్లో పెసరట్లు చాలా బాగుంటాయి సార్," అన్నాడు హరి.

"ఔనా!" అంటూ అతన్ని ఫాలో అయ్యేను.

ఆ బొడ్డవర జంక్షన్లో కుడిపక్కనున్న పాక కనిపించింది. దాని ముందు ఒకటే జనం.

"రండి," అంటూ ఆ పాకలోకి తీసుకెళ్లేడు హరి.

భగభగా మండుతున్న పుల్లల పొయ్యి మీద పెద్ద పెనం పెట్టి పెసరట్లేస్తున్న మనిషి ముందు మూగిన జనం నాకు ముందంటే నాకు ముందంటున్నారు. లక్కవరపుకోటనించొచ్చిన ఆ కుర్రోడైతే, "నాకూ మా బామ్మరిదికీ కలిపి మూడు అట్లు... ఉల్లిపాయలెక్కు వెయ్యి," అంటున్నాడు.

ఎవరికేసీ తలెత్తకుండా అట్లేసే పనిలో చాలా సీరియస్‌గా వున్న ఆ మేష్టరు సీనియర్లా ఉన్నాడు. రాత్రి మందు చాలక సరిగ్గా నిద్రపోనట్టుంది ముఖం.

రోజూ తెల్లవారుజామునించి పెసరట్టు మట్టుకి వేసి అమ్మి తర్వాత తడికల్తో మూసేస్తారంటి హోటలు. బయట తగిలించిన బోర్డు మీద 'ఆర్తి వెంకటరమణా కాఫీ క్లబ్' అని రాసుంది.

ఆ పుల్లల పొయ్యా, ఆ వాతావరణం చూస్తున్న నా లోపల చిరాకంతా క్షణాల్లో ఎగిరిపోయింది. హరిని పిల్చి, "అంత బాగుంటాయా ఇక్కడి అట్లు?" అన్నాను.

"మాకైతే బాగుంటాయి. మరి మీ జిల్లాలో ముఖ్యంగా మీ కోనసీమలో మీరు చాలారకాల పెసరట్లు రుచి చూసి వుంటారనుకోండీ," అన్నాడు.

నిజమే... రంపచోడవరం పోలీస్టేషను ఎదురుగుండా వుండే భాగ్యలక్ష్మి హోటల్లో పెసరట్టూ, పసలపూడి పక్కనే వున్న రామచంద్రపురంలో తంబీ అనే తమిళోడేసే పెసరట్టూ, పాపికొండలకి ముందు కొరుటూరు సర్పంచి భార్య పెంటమ్మేసే నేతి పెసరట్టూ, ఆత్రేయపురం క్రిష్ణంరాజుగారి హోటల్లో ఆళ్లబ్బాయి ఏసురాజేసే పెసరట్టూ వీటన్నిటికంటే మించి సఖినేటిపల్లి సూరిబాబు పెసరట్టు. తెల్సి అన్నాడో తెలీకన్నాడో ఈ హరి. ఎన్నిచోట్ల ఎన్నిరకాల పెసరట్లు!!!



*చిమిడిపల్లి వైపు వెళ్తుంటే తగిలే 82 నెంబరు టన్నెల్*

సీవెండి పళ్లెంమీద పరిచిన అరిటాకు మీద పొగలొస్తున్న ఉప్మా పెసరట్టు నాకందిస్తా, "ఈ రుచి చూడండో సారి," అన్నాడు హరి.

ఊదుకుంటూ తింటున్న నాకు ఆ వేడిలో రుచి తెలీటంలేదు. ముందతన్ని తృప్తిపరచడం కోసమని "బాగుంది," అంటూ తింటూ, ఆ పాకకి కుడిపక్కనించి ఉన్న రోడ్డుని చూస్తూ "ఈ రోడ్డమ్మట విజయనగరం వెళ్లిపోవచ్చుగదా?" అన్నాను.

"అవునండి," అన్నాడు హరి.

"గురజాడ అప్పారావుగారి ఇల్లు దాటి ముందు కెళ్తే వచ్చే రోడ్డుని పైడితల్లమ్మవీధి అంటారనుకుంటాను గదా... ఆ రోడ్డులో వున్న లక్ష్మీవిలాస్ వుంది గదా?"

"ఉంది సార్."

"అందులో పలావు చాలా బాగుంటది. బియ్యం నైస్‌గా నేతిలో వేపుతారు."

"మీరెప్పుడు తిన్నారు?"

"వైజాగ్‌లో మేం మహర్షి సినేమా తీసే రోజుల్లో ప్రొడ్యూసర్ రవికిషోర్‌గారు తీసుకెళ్తే ఆయనకూడా వెళ్లి తిన్నాను."

"అవునవును... ఒక్క పలావేంటి ఇంకా అన్ని ఐటమ్సూ బాగుంటాయి ఆ హోటల్లో... వెళ్దామా?" అన్నాడు.

"ఇప్పుడొద్దులేగానీ మరి ఈ రోడ్డు పట్టుకునెళ్తే

వచ్చే విజయనగరానికంటే ముందు అలమండ అనే వూరు తగుల్తుంది గదా?" అన్నాను.

"దాని రూటు సెపరేటులెండి... తెలిసినోళ్లెవ రన్నా ఉన్నారా ఆ వూళ్లో?" అన్నాడు.

"కెఎన్‌వై పతంజలిగారిది ఆ వూరేగదా... ఆయన కూడా మంచి భోజనప్రియులు," అన్నాను.

రెండు పెసరట్లు తిని, తిరిగి ఆ బొడ్డవర స్టేషను కొస్తే ఇంకా అక్కడే ఆగున్నా రైలుని చూసి, 'అరె!!!' అనుకుంటా కంపార్ట్‌మెంట్లోకి దూరిపోయేం.

అరగంట తర్వాత కదిలినా రైలుబండి ఆ కొండ ల్లోపలున్న శివలింగపురం, తైడ, చిమిడిపల్లి స్టేషన్లు దాటి బొర్రాగుహలు దగ్గరకొచ్చేటప్పటికి మధ్యాన్నమ యింది. చాలామంది దిగిపోయేరు. అంతా టూరిస్టులే. ఎక్కువగా బెంగాలీ, ఒరియావాళ్లు.

ఎత్తైన ఆ స్టేషన్ దిగువలో వున్న కొత్త వలసోళ్ల హోటల్లో టిఫిను తప్ప భోజనంలేదు. వాళ్లంతా ఈ హరికి బాగా పరిచయం అనుకుంటా. చాలా చనువుగా లోపలికెళ్లిపోయి పెనంమీద అట్లేసేసి, పచ్చట్లో ఉప్పు చాల్లేదని తింటున్న వాళ్లంటుంటే కలిపేసి కాసేపు కేష్ కౌంటర్లో కూర్చుని చాలా అల్లరి చేసినోడల్లా ఓ అరగంట తర్వాత బయటికొచ్చేడు.

అక్కడినించి అరకు వెళ్లడానికి కారు మాటా డేసేకా హోటల్లోంచి బయటకొచ్చిన వేం ఆ కారెక్కాం.




బొర్ర గుహల రైల్వేస్టేషన్

"ఒకప్పుడీ బొర్రాలో వుండే హోటళ్లకి ఒక పద్ధతి వుండేది," అన్నాను.

"ఏంటండీ?"

"ఇక్కడి గుహలు చూడ్డానికొచ్చినోళ్లు మేమింత మందిమి భోజనానికొస్తాం అని ఇక్కడుండే పాకహోట లోళ్లకి చెప్పేసి అక్కడ ఒడ్లు బొక్కుతున్న కోళ్లలో వాళ్లకి నచ్చిన పుంజునో పెట్టనో చూపించి, దీన్ని కోసి వండె య్యండి అంటా గుహలు చూడ్డానికెళ్లొచ్చేటప్పటికి వాళ్లు చెప్పిన పద్ధతిలో భోజనం రెడీగా వుండేది." ఇదా హరికి చెప్పి, "ఇక్కడెక్కడో ఒక తల్లీకూతుళ్ల హోటలుం డేది. మేమెప్పుడొచ్చినా అందులోనే భోజనాలు... భలే రుచిగా వుండేయి వాళ్ల వంటలు," అన్నాను.

నవ్వేసిన హరి, "ఇది ఏనాటి మాటండి... ఇప్ప డాళ్లెవరూ లేరు... ఊరు చూడండి... బెంగాలీ టూరిస్టు లాళ్లు బాగా రాడంతో ఎలా పెరిగిపోయిందో చూడండి. ఏపీ టూరిజం వాళ్ల అడ్మినిస్ట్రేషన్తో చాలా మార్పొచ్చే సింది ఊరు," అంటుంటే కదిలిన ఆ కారు బొర్రా దాటుతున్నప్పుడు ఆవేళ తల్లీకూతుళ్ల హోటలు ముందు జరిగింది గుర్తుకొచ్చింది.

ఆర్ట్ డైరెక్టర్ యాదూ, కెమెరా అసిస్టెంట్ సుబ్బా రావూ, డాన్స్ అసిస్టెంట్ పద్మా నేనూ అరకొచ్చేం. ఎలాగూ ఇక్కడదాకా వచ్చేంగదాని ఆవేళ పొద్దుట బొర్రాగుహల దగ్గర భోజనాలు చేద్దామనుకుని కారెక్కేం. ముప్పావు గంటలో మలయగూడా జంక్షన్లో కొచ్చేసి ఎడంపక్కకి తిరిగిపోయిన మేం, ఇంకో ఇరవై నిమిషాల్లో బొర్రా రైల్వేట్రాక్ దాటేసేకా చింతచెట్టు జంక్షన్ దగ్గర కారాపేసి మరి నడక లంకించుకున్నాం.

రకరకాల హోటళ్లు... పాకలు... వాటిని నడిపే ఆడామగా వెళ్తున్న టూరిస్టుల్నీ ఆపి, "భోజనాలు ఆర్డరు చెయ్యండి," అంటున్నారు.

కొమ్ముల హరిబొందు అనే గిరిజనుడి ఇంట వతలి గుట్టమీదున్న మామిడిచెట్టు కిందుంది ఆ పాక హొటేలు. దాన్ని నడుపుతున్న ఆ తల్లీకూతురూ మమ్మల్ని పిల్చి భోజనాలు ఆర్డర్ చెయ్యమంటు న్నారు.

"ఈళ్లేదో బానే వండేలా వున్నారు. ఆర్డర్

చేద్దామా?" అన్నాడు యాదు.

"నీ ఇష్టం," అన్నాను.

వాళ్లిద్దర్లో ఆ కూతురి దగ్గరకెళ్లిన యాదూ, "మాకు కోడి ఇగురు కావాలి. చింతపండురసం పెట్టండి," అన్నాడు.

"సరే ఎలాంటి కోడి కావాలో ఆ మేస్తున్నవాటి లోంచి ఏరుకోండి," అంటా రాటకి కట్టేసిన ఆ రెండు కోళ్లని చూపిస్తే వాటి దగ్గరకెళ్లిన పద్మ ఏది బాగుందా అని చూస్తుంది.

అంతసేపూ కాస్త ఎడంగా నిలబడున్న ఆ మనిషి పద్మ దగ్గరకొచ్చి "ఈ నల్లకోడి బాగుంటది... ఆ మచ్చలకోడి వద్దు... అది జబ్బు కోడి," అంటుంటే, "ఆళ్లు చూసుకుంటార్లే... నువ్వు బయటకెళ్లు ముందు," అంటా పాకలోంచి ఆ తల్లి అరుస్తుంటే తలొంచుకుని పక్కకెళ్లిపోయేడా మనిషి.

అడ్వాన్స్ కింద సగం డబ్బులిచ్చి గుహలవేపెళ్లి రెండు గంటల తర్వాత తిరిగొచ్చేటప్పటికి ఆళ్లన్నట్టే వేడి వేడి భోజనాలు రెడీగా వున్నాయి.

అలాంటి కోడి ఇగురు ఇంతకుముందెప్పుడూ తినలేదు... అంత రుచి. చింతపండూ టమోటాలు వేసి కాసినా చారు రుచి అమోఘం. నేనొక్కడ్నే కాదు మేమందరం కూడా ఎప్పుడూ తిననంత తిన్నాం.

అంత చక్కని భోజనాలు పెట్టిన వాళ్లు చికెనుకి డబ్బులు తీసుకోకపోయేసరికి "అదేంటీ?" అన్నాడు యాదు.

తలొంచుకున్న ఆ తల్లి, "మీకు కోడిమాంసం వేసి పెడితే గదాండీ డబ్బులు తీసుకోడానికీ?" అంది.

షాకయిపోయిన సుబ్బారావు, "అదేంటీ... ఇంత సేపూ మేం తిన్నది చికెను కాదా?" అన్నాడు.

"కాదండీ," అందా అమ్మాయి.

"మరేంటీ?"

"పన్నీర్."

"ఔనా!!!" అన్నాను ఆశ్చర్యంగా.

"మీకు చికెనేసి పెట్టకపోడానికి ముందొకటి జరిగిందండి. ఇందాక మీ దగ్గరకొచ్చి కోళ్ల గురించి మాటాడేడే... ఆడు మా తమ్ముడు ఫకీర్రాజు. ఏం దొరికితే అది పట్టుకుపోయి అమ్మేసుకునే తాగుబో తెదవ. ఇందాకా మీరలాగెళ్లాకా మమ్మల్నిద్దర్నీ లోపల కెళ్లనిచ్చి ఆ కోళ్లనెత్తుకుపోయేడండి దొంగసచ్చినోడు..." అంటా బాధపడతా మాటాడిందా తల్లి.

జరిగిందానికి క్షమించమంది కూతురు.

"అది కోడి ఇరుగు కాదంటే ఇంకా నమ్మబుద్ది య్యడంలేదు," అంది పద్మ.

నాకూ అలాగే అనిపించడంతో నేనూ అదే అన్నాను.

ఆనాడు జరిగిందంతా తల్చుకుంటుంటే వెచ్చటి ఎండలో కలగలిసిన చలిగాలి కారు లోపలికొస్తుంది. ఆ రోజుల్ని తల్చుకుంటా చూస్తుంటే అవే పచ్చటి అందాలు, అదే చల్లదనంలో వెచ్చదనం కల్సిన వాతా వరణం. ఈ అందాల కొండల మధ్యే ఆనాడు గాలి కొండపురం రైల్వేగేటు సినిమా తీద్దామనుకున్నాను. కామిని వేషంలో సిల్క్‌స్మితని ఈ అందాల మధ్యలోనే తిప్పుదామనుకున్నాను.

తిప్పలేకపోయేను... తియ్యలేకపోయేను...

మలయగూడా, గాలికొండా దాటేకా మేమెక్కిన ఆ కారు సుంకరమెట్ట ఊరు దాటడానికి చాలా అవస్థ పడుతుంది. ఎందుకంటే ఆవేళ ఆ వూరి సంత. కొండ ల్లోపలి కుగ్రామాల్లోంచి దిగడ్డ జనం. ఆ లోయల్లో పూసే ఒలిసిపూలల్లా తెగ కళకళ్లాడిపోతుంటే, సామాన్లు పట్టుకుని కిందినించొచ్చి దుకాణాలు పెట్టిన ఆ బుల్లి బుల్లి వ్యాపారస్థులు ఆ గిరిజనులకి పావళాది రూపాయి పావళాకి అమ్మే పనుల్లో చాలా బిజీబిజీగా వున్నారు.

కారు దిగేసిన మేం నెమ్మదిగా రమ్మని ఆ డ్రైవర్‌కి చెప్పి సంతంతా చూసుకుంటా ఆ చివరికొచ్చే టప్పటికి బాగా టైము పట్టింది.

"ఇందాక బొర్రా దాటిన తర్వాత చాలాసేపలా గుండిపోయిన నన్ను, "ఏంటి సార్ తెగ ఆలోచిస్తు న్నారు?" అన్నాడు హరి.

"ఏంలేదు... ఆ రోజుల్లో బొర్రాగుహల్లో నడిపిన

ఆ తల్లీకూతుళ్ల హోటల్లో జరిగిన ఆ ఇన్సిడెంటు గురించి..."

"ఇప్పుడు మనం వెళ్తున్న అరకులో కూడా అలాంటి హోటేలేవన్నా వుండేదా సార్ ఆ రోజుల్లో?" అంటా ఆ హరి అడిగిందానికి ఆనాటి విజయనగరం రాజుగారి హోటలూ ఆనాటి అరకూ అన్నీ గుర్తు కొస్తుంటే సంతలోంచి బయటకొచ్చిన మాపక్క కొచ్చాగింది కారు. మేం ఎక్కేకా కదుల్తుంటే అప్పటి తీపి గుర్తుల జడివాన.

అరకులోయ మొత్తానికి నాలుగంటే నాలుగే గెస్ట్‌హౌసులుండేవి అప్పుడు. పదంటే పదే కొంపలుండి పొద్దోయేకా చలినిండిన చీకట్లో నూనెదీపాల్తో ఒంటరిగా ఉన్న గిరిజనుల కన్నెపిల్లలాగనిపించే అందాల అరకు లోయ.

బయటూళ్లనించొచ్చిన గెస్టులూ, మద్రాసు నించి సినిమా షూటింగులకొచ్చినోళ్లూ దిగేది ఆ గెస్ట్ హౌసుల్లోనే. వాటికి సంబంధించిన ఆఫీసర్లుగానీ వస్తే రూముల్లో వుండే సినిమావాళ్ల సామాన్లు బయట పెట్టేసేవారు. సాయంత్రం షూట్ అయ్యేకా వచ్చినా సినిమా జనాల కాపురాలు చెట్ల కిందే. అలాగే బయటకి ఫోను చేసుకోవాలంటే పోస్టాఫీసులో ఒకే ఒక పిన్ కార్డ్ సిస్టమ్ డొక్కు ఫోనుండేది.

చూరు నేలమీదికి దిగిపోయుండే ఒకపాక. దాన్ని 'విజయనగరం రాజుగారి మిలటరీ హోటలు' అనేవారు. అందులో వంటల రుచి గురించి అర్డినరీగా చెబితే సరిపోదు. పంచె, పొందూరు ఖద్దరు చేతుల బనీనూ వేసుకునుండే ఆ హోటలు ఓనరు రాజుగారు చేసే మర్యాదల్లోనే సగం రుచి ఉండేది. వంటలన్నీ బయటోళ్లకి కనిపించని ఆ రాజుగారి భార్యే చేసేవారంట. ఆ నూనె, నెయ్యి, వంట సామాన్లు, కూరగాయలు అన్నీ తాజా తాజాగా వుండేవి. చిన్ని చిన్ని సీవెండి గిన్నెల్లో వేటమాంసం, కోడి మాంసం కూరలు, ములక్కాడ ముక్కలేసిన చిక్కటి పప్పుచారు. చచ్చే వరకు మర్చిపోలేని రుచులవి. నాకు తెల్సి రుచి రావడంకోసం ఏదో పొడుం గుండకొట్టి ఆ పప్పుచారులో వేసేవారా రాజుగారి భార్య. అదేంటంటే, "నాకు తెలీదు... మీరన్నట్టు రుచికోసం ఏదో కలుపుతుంటారేమో మా ఆడోళ్లు," అంటా నవ్వేసేవాడా రాజుగారు.

ఆరోజు మధ్యాన్నం తర్వాత షూట్ ఎర్లీగా అయిపోయిందని వైజాగ్ బయల్దేరిన నేను రాత్రి పదకొండు దాటేకా లోయలోకి దిగేను.

మెస్‌కి కబురుచేస్తే ఫుడ్డేం లేదన్నారు. అప్పుడీ రాజుగారి హోటలుకెళ్తే అప్పటికప్పుడు చారు కాయించి, కోడివేపుడేయించేరు.

ఆ రుచి గురించి మళ్లీ మాటాడ్డం మానేసిన నేను డబ్బులిస్తా, "ఇంత రాత్రిపూట చికినెక్కడిదండీ?" అన్నాను.

ఆ గుడ్డిదీపం వెలుగులో చిల్లర లెక్కెట్టి తిరిగిస్తున్నా రాజుగారు, "అర్ధరాత్రనకా అపరాత్రనకా మీలాంటోరొచ్చి అడుగుతారని సందకాడే కొంత కోడి మాంసం ఆగిలేయిస్తుంటాను," అన్నారు.

ఆ రాజుగారి కుటుంబం ముగ్గురంటే ముగ్గురే. ఆయనా ఆయన భార్యా సంతలోకెళ్లి కూరగాయలూ, దిగువకెళ్లి వంటసామాను కొనుక్కొచ్చే కొడుకు. ఆ కుర్రోడికి చీపురుపల్లి సంబంధం సెటిలయ్యింది. ఆనకో రేపో పెళ్లి చేద్దాం అనుకుంటుండగా సుంకర మెట్ట మలుపులో జరిగిన జావా మోటారు సైకిలు యాక్సిడెంటులో దారుణంగా చనిపోయేడా కొడుకు.

బెంగెట్టేసుకున్న ఆ రాజుగారు, 'ఆడే లేనప్పుడీ వ్యాపారమదీ ఎందుకూ,' అనుకునేసి హోటేలు పాక పీకేసి ఈ అరకునించి ఖాళీ చేసెల్లిపోయేరు.

ఘాటీ దిగిన మా కారు బీజుపురం, పానిరంగిని దాటి అరకువేలీలోకొచ్చింది.

ఇప్పుడు నలభై అయిదు లాడ్జీలతో రకరకాల హోటళ్లతో దుకాణాల్తో కలతిరుగుతున్న రకరకాల భాషల టూరిస్టులతో ఒక పిచ్చి టౌనయిపోయిన ఆ అరకులోయలో ఆనాటి విజయనగరం రాజుగారి మిలటరీ హొటేలు పాక ఎక్కడుందా అని వెతుకుతా ఏమాత్రం ఆనవాలు గట్టలేకపోయిన నేను ఆ జ్ఞాపకాల్నే జపం చేసుకుంటా కొల్లాపుట్టు కాటేజెస్ వేపు బయల్దేరేను. ✿




HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS

# AROUND THE WORLD
# SHIPPING

**3-5 Days Door to Door Delivery**

Medicines | Food Items | Clothes | Gift Items | And Many More

CALL US NOW AT

**+1 (470) 384-9581**

HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS

❖ చంద్రహాస్

# కొసరి పాటల కొసరాజు



***కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.***

***కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతో గానీ జరగలేదు.'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.***

***మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణీ చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.***

## వేదాంతం రాఘవయ్య, సి. పుల్లయ్య సినిమాలు

గూడవల్లి రామబ్రహ్మంగారి రైతుబిడ్డ (1939) కొసరాజు రాఘవయ్య గారికి తొలి అవకాశం కల్పించిన సినిమా అని చాలాసార్లు చెప్పుకున్నాం.

రామబ్రహ్మం అంతకుముందే కనకతార (1937) సినిమాలో ప్రొడక్షన్ మేనేజర్‌గా ఉన్నప్పుడు తన 'ప్రజామిత్ర' పత్రికలో పని చేస్తున్న సముద్రాల రాఘవా చార్యులవారిని ఆ సినిమాలో రచయితగా చేరేలా తోడ్పడ్డారు.

అంతేగాక అప్పటివరకూ వస్తున్న పౌరాణికాలకు భిన్నంగా సంచలనం సృష్టించిన సాంఘికాలు నిర్మించిన రామబ్రహ్మం, రైతుబిడ్డలో కూచిపూడి నాట్యకళను తొలిసారిగా సినిమాల్లోకి ప్రవేశపెట్టిన ఘనత కూడా దక్కించుకున్నారు. ఈ సినిమాలో జమీందార్లు రైతులను మభ్య పెట్టడానికి కూచిపూడి నృత్యం ఏర్పాటు చేస్తారు. అప్పుడు రామిరెడ్డి (ఈ పాత్ర వేసింది కూడా కొసరాజే) అనే రైతు నాయకుడు వచ్చి వారిని మోసపోవద్దని హెచ్చరిస్తాడు.

ఇక్కడ కూచిపూడి వారి సంప్రదాయ దశావతార నృత్యాన్ని అమోఘంగా ప్రదర్శించిన కళాకారుడు 20 ఏళ్ల వేదాంతం రాఘవయ్య.

అంతా రామమయం అన్నట్టుగా తెలుగుతెరను సుసంపన్నం చేసిన ముగ్గురు రాఘవ నామధేయులను సినీరంగ ప్రవేశం చేయించడంలో రామబ్రహ్మంగారి పాత్ర ఎనలేనిది.



'భరత కళాప్రపూర్ణ' వేదాంతం రాఘవయ్యగారి జీవితాన్ని చూస్తే బహుముఖీనమైన ఆయన ప్రజ్ఞ అచ్చెరువు గొలుపుతుంది. సినిమారంగంలోకి రాకముందే సింహతలాట ఘంటాకంకణాలు, హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసుచే గండపెండేరం, చల్లపల్లి రాజావారి బంగారు పతకాలు అందుకున్న

అత్యున్నతస్థాయి కళాకారుడు, తర్వాత సినీప్రవేశం చేసిన మెరికల్లాంటి వెంపటి పెదసత్యం, పసుమర్తి కృష్ణమూర్తి, వెంపటి చినసత్యం మొదలైన కూచిపూడి కళాకారులకు మార్గదర్శకుడు వేదాంతం రాఘవయ్య.

ఉషాపరిణయంలో ఉషాసుందరిగా ఆయన నృత్తంలోని వేగాన్ని చూసి కూచిపూడి శైలిలో ఇంతకంటే గొప్ప కళాకారుడు లేడు అని చెన్నపురి విమర్శకులు ప్రశంసించారట.

రైతుబిడ్డ తరవాత పన్నెండేళ్ల పాటు చలన చిత్రాలలో నృత్యకళాకారుడిగా, నృత్యదర్శకుడిగా ఆయన సేవలు అందించారు. తర్వాత తరాల వారికి వేదాంతం రాఘవయ్య గురించి చెప్పుకోవాలంటే ఒక్క దేవదాసు (1953) సినిమా చాలు. దేవదాసు, అనార్కలి, చిరంజీవులు, సువర్ణసుందరి, బాలనాగమ్మ మొదలైన కళాఖండాలకు దర్శకుడిగా ఆయన కీర్తి చిరస్థాయి. ఆయనలా సంప్రదాయ నృత్య నేపథ్యం నుండి వచ్చి దర్శకత్వశాఖలో అఖండ విజయాలు సాధించిన వ్యక్తి మరొకరు లేరు.

కూచిపూడి యక్షగాన సంప్రదాయానికి బద్ధంగా రూపొందిన రహస్యం సినిమాలోని 'గిరిజాకళ్యాణం' మల్లాది రచన, ఘంటసాల సంగీతంతో పాటు సిసలైన కూచిపూడి భాగవతుల నృత్య పాటవానికి కూడా చెప్పుకోవాలి. చాలాకాలం తరవాత ఇందులో సూత్రధారులుగా వేదాంతం రాఘవయ్య నర్తనాన్ని (వేదాంతం రత్తయ్య శర్మ, భాగవతుల యజ్ఞనారాయణ శర్మతో పాటు) చూడవచ్చు.




వేదాంతం రాఘవయ్య దర్శకత్వం వహించిన సినిమాలలో నరసు స్టూడియోస్ వారి భలే అమ్మాయిలు (1957) సినిమాలో 'చకచక ఝునతా తకధిమి కిటత' అన్న అద్భుతమైన జిప్సీ పాట కొసరాజు రాసినదే.



చకచక ఝునతా - తకధిమికిటతా
పకపక నవ్వుతా - పంతవాడతా
ఎంట ఎంట తిరుగుతున్న జంట షోకు సూడరే

హేయ్! చకచక ఝునత - తకధిమికిటతా
పకపక నవ్వుతా - పంతవాడతా
ఎంట ఎంట తిరుగుతున్న జంట షోకు సూడరే

పక్కనున్న పిల్లా! పంచదారబిళ్ల
టక్కులెన్నొ చేస్తున్నది
ఆ యందగాణ్ణి బుట్టలోన ఏసుకున్నది

మనసు లాగినాది! వయసు దోచినాది
మచ్చుమందు చల్లినాది
అబ్బబ్బ వుచ్చువేసి పట్టినాది - హైసో ॥చక॥

సూదంటురాయల్లె లాగుతున్నదీ వాలు
సూపుల్‌తో లోకుల్ని వూపుతున్నది ॥వాలు॥

వొళ్లు తెలియనీకా కళ్లు గాననీయకా
గీటు దాటకుండ కన్ను గీటుతున్నదీ
దీని నాటకాలు తెలిసెనని నవ్వుతున్నదీ

మంచి కులుకులాడీ - తళుకు బెళుకులాడీ ॥మంచి॥

బలే వన్నెచిన్నెలెన్నో చూపు వగలాడీ
ఆహా! వలపుజూపి మోసపుచ్చువాయాడీ

మురిసిపోయె రాజా ముచ్చటైన రోజా
అంతు తెలిసి అడుగువెయ్యవోయ్ హైహో ॥చక॥

ఝుమ్‌ఝుమ్ అంటూ తుమ్మెదలాడీ
జుంటితేనె తాగుతున్నవీ
వహ్వా! సొక్కుపుట్టి సోలుతున్నవీ

రంగు రంగు చిలకలూ బంగారు గిలకలూ
పందెవేసి ఎగురుతున్నవీ
ఆకాశాన పల్లటీలు కొట్టుతున్నవీ హైహో ॥చక॥

ఈ పాటలో పల్లవి మొదలు ప్రతి పంక్తి ప్రతి ప్రయోగం కొసరాజుకే సాధ్యమైన రీతిలో అపురూపంగా ఉంటాయి. ఉదాహరణగా మొత్తం పాట అంతా చూడొచ్చు.

అంత అందంగానూ రాజేశ్వర రావు సంగీతం, జిక్కి బృందం గానం చేశారు.

అంజలీ పిక్చర్స్ వారికి వేదాంతం




రాఘవయ్య చాలా సంవత్సరాలపాటు ఆస్థాన దర్శకుడు. ఈ భాగస్వామ్యంలో 1960లో వచ్చిన ఋణానుబంధం సినిమాకు గాను కొసరాజు మూడు మంచి పాటలు రాశారు.

'ఓహో వయ్యారి లాహిరి రావే రంజైన రంగేళి లాహిరి...' దీపావళి సందర్భంగా పాడుకునే పండుగ పాట.

*ఓఓ ఒహో ఒయ్యారి లాహిరి*
*రావే రంజైన రంగేళి లాహిరి*
*వచ్చింది దీపాలపండగ - ఉన్నోళ్ల డబ్బంత దండగ*
*వారే వయ్యారి లాహిరీ - రావే రంజైన జాహిరీ*
*వచ్చిందీ దీపాలపండగ - ఉన్నోళ్ల డబ్బంత దండగ*
*దిబ్బు దీపావళి - మళ్లీ వచ్చె నాగులచవితి*

*ఓ... మేడల్లో చూడరే - మిద్దెల్లో చూడరే*
*రంగు మతాబాల జోరు*
*పాకల్లొ చూడరే - పంచల్లో చూడరే*
*సొగసైన దీపాల తీరు - ఎంతో సొగసైన దీపాల తీరు*
*కోట్లు కూడబెట్టినా - గొప్ప వెలగబెట్టినా*
*మనకున్న యీ హాయి మహరాజుకు లేదోయి ॥ఓ॥*

*విందులకు చిందులకు - నగలూ నాణాలకు*
*కలవాళ్లు విరజిమ్ముతారు*
*డబ్బు కలాళ్లు విరజిమ్ముతారు*
*కలియోగం జోతాగి - చింపీ చీలికగట్టి*
*లేనోళ్లు సంబరపడతారు*
*పైసా లేనోళ్లు సంబరపడతారు*
*ఓఓ - కారుల్లొ తిరిగినా పరుపుల్లొ దొర్లినా*
*ఎన్నరాని మన సుఖమూ ఎవరికి రాదూ నిజమూ*
*ఒహై ఒహై...*



ఈ పాటలో చెప్పినట్టుగానే దీపావళి మంటల్లో ఆ ఊరి జమీందారు దాచుకున్న సొమ్మంతా తగలబడిపోతుంది. అది కథకు కీలకం అవుతుంది. ఎప్పుడూ సాత్వికమైన, వయస్సు మళ్లిన పాత్రలు ధరించే గుమ్మడి ఈ సినిమాలో రౌడీ సుబ్బన్నలాగా నాయక లక్ష్మిని (అంజలి) తోబుట్టువుగా చూసుకునే మంచి మనసున్నవాడిగా వయసుకు తగ్గ పాత్రలో అలరిస్తారు. ఈ పాటలో అంజలీదేవితో పాటు గుమ్మడి స్టెప్స్ కూడా చూడొచ్చు. ఆదినారాయణరావు చేసిన వరుసలో సుశీల, పి.బి. శ్రీనివాస్ కంఠాల్లో హాయిగా ఉంటుంది ఈ పాట.

రౌడీ సుబ్బన్న, లక్ష్మి పొలం పనులు చేసుకుంటూ పాడే 'ఏహే ఏహే ఒహోమ్ ఓహోమ్ నీళ్లు తోడాలే ఈ మడవలన్నీ మార్చి మార్చి మళ్లు కట్టాలే...' అచ్చమైన పల్లెటూరి రైతుల పలుకుబడితో కొసరాజు వ్రాసారు.

సందర్భం చూస్తే కొసరాజు వ్రాసిన ఆడుతు పాడుతు పనిచేస్తుంటే, అలాగే శైలిపరంగా ఏరువాక సాగారో పాటలు గుర్తుచేస్తుందీ పాట. బోదె అంటే పంట కాలవ. మడవ అంటే మళ్లకు నీళ్లు నిల్వచేసే అడ్డకట్ట.

ఇవిగాక 'ఒలి ఓలి ఒలియా ఒహిరి సహిరి ఒలియో...' అనే మరో కొసరాజు మార్క్ మాటల పాట కూడా ఋణానుబంధం సినిమా కోసం కొసరాజు వ్రాసారు.

వేదాంతం రాఘవయ్య దర్శకత్వం వహించిన



ఏహే ఏహే ఒహోం ఒహో నీళ్లు తోడాలే
యీ మడవలన్ని మార్చిమార్చి మళ్లుగట్టాలే - అమ్మీ
అహో అహో యీడేయీడే తోడు వున్నానోయ్
యీ బోదెలన్ని బారుజేసి మలుపుతున్నానోయ్ - అన్నా

పొద్దుపొడుపుటెండ అదరగాసే
చద్ది బువ్వ మూట ఎదురుజూసే

యిసిరి యిసిరి ఒరుగాలి యేసే
యిగిరి యిగిరి సేల మెర్రెలేసే
తడుపు బాగపడాలోయ్ - తలపులన్ని పండాలోయ్
ఓరన్నా - ఓలమ్మీ - ఔనా! ॥ఏహే॥

కోడికూతతోనె మేలుకుందాం -
కాయాకసరూ పైరు జేసుకుందాం

ఒళ్లు వొంచి పాటు జేసుకుందాం
ఒకరికింద లొంగకుండ ఉందాం
దిగులుమాని తిరుగుదాం - మగసిరిగా బతుకుదాం
ఓరన్నా - ఓలమ్మీ

చివరి సినిమా భలే ఎత్తు చివరకు చిత్తు (1970) సినిమాలోని 'మన పేరు గంగారాం మా ఊరు సింగారం...' పాట సాహిత్యం చూడండి.

ఇది అపరాధ పరిశోధనతో కూడిన ఒక సస్పెన్స్ సినిమా. ఒక హోటల్లో హత్యతో మొదల వుతుంది. వేదాంతం రాఘవయ్యగారు యాభైలలో తీసిన కళాఖండాలనూ చివరి లో తీసిన ఈ సినిమానూ చూస్తే కాల క్రమేణా కథలలో వచ్చిన మార్పులు కన బడతాయి. అందులో మరో విచిత్రం నేర పరిశోధన చేసే ప్రధానపాత్ర ఒక డిటెక్టివో, పోలీసో కాకుండా ఒక రౌడీ, పేరు గంగా రాం. అతని కోసం వ్రాయపడ్డ పాట ఇది. పాత్రోచితంగా బానే ఉంటుంది.




అతితక్కువ పాటలైనా సాధారణ మైన కామెడీ పాటలుగాక సాహిత్య

హే జమ్మడ కంజు!
మన పేరు గంగారాం మా ఊరు సింగారాం
మన చెయ్ దెబ్బ చూస్కోరబ్బా
దిగిరావాలి వాడెబ్బా... జమ్మడకంజు! ॥మన॥

గూండాలకు తలగుండునురా
రౌడీలకు రారాజునురా
మంచైతే తల వొంచేస్తాం
చెడ్డైతే తల తుంచేస్తాం! జమ్మడకంజు! ॥మన॥

మనసైతే నేస్తం చేస్తాం
ప్రాణానికి ప్రాణం ఇస్తాం
యెనకాతల గోతులు తీస్తే
యమలోకం చూపిస్తాం... హే జమ్మడకంజు ॥మన॥

రామన్నతో పందెం కడతాం
భీమన్నతో కుస్తీ పడతాం
అరె అవ్ రే బేటా ఆవ్
హనుమన్నకు దణ్ణం పెడతాం
బస్తీమే సవాలు కొడతాం... హే జమ్మడకంజు ॥మన॥

పరంగా కొసరాజుతో మంచి పాటలు వ్రాయించు కున్నారు వేదాంతం రాఘవయ్య.

## 2


సి. పుల్లయ్యగా పేరు తెచ్చుకున్న చిత్తజల్లు పుల్లయ్యగారు తెలుగు సినీరంగం తొలి రోజుల నుంచి ఎన్నో విషయాల్లో అగ్రగామి.

కాంగ్రెస్ సేవాదళంలో చేరటానికి బొంబాయి వెళ్లి అనుకోకుండా ఒక ఫిలిం లాబ రేటరీలో బ్రతుకు తెరువు ప్రారంభించిన పుల్లయ్య, తన సొంత ఊరు కాకినాడలో మొదటి మూకీ చిత్రాన్ని తయారుచేసారు. టాకీ సిని మాలు మొదలయ్యాకఆయన ముప్పై లలో ఈస్టిండియావారికోసం తీసిన సావిత్రి (1933), లవకుశ (1934) అఖండ విజయాలు చవిచూశాయి. ఈరోజుకు కూడా చెప్పుకునే జెమినీవారి బాలనాగమ్మ (1942) ఆయన తీసిందే.

ఇక లలితాశివజ్యోతి వారి కోసం ఆయన 1963లో మళ్లీ తీసిన లవకుశ

తెలుగులో మొదటి రంగుల చిత్రంగానే గాక అనేక విధాలుగా చరిత్ర సృష్టించింది.

సినిమాలు తీయడమే కాకుండా ఆ తొలిరోజుల్లో తెలుగునాట ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయడం కోసం ఉద్యమ స్ఫూర్తితో పుల్లయ్య పని చేశారు. దేశంలో 50వేల థియేటర్లు నిర్మించబడితే సినిమా ఒక పరిశ్రమగా నిలదొక్కుకుంటుందని చెప్పేవారట. భారతదేశంలో తొలి డాక్యుమెంటరీ (గంగానది మీద), మద్రాసులో దక్షిణభారతంలోనే మొదటి ఎయిర్ కండిషన్డ్ థియేటర్ మినర్వా, దేశంలో మొదటి ఓపెన్ ఎయిర్ థియేటర్ రూపకర్త కూడా ఆయనేనట.



ఇక ఆయన పరిచయం చేసినంతమంది తారల్ని ఎవరూ పరిచయం చేయలేదు అంటారు. భానుమతి, కృష్ణవేణి, అంజలిదేవి, కస్తూరి శివరావు, రేలంగి, మొదలైన వారందరూ ఆయన ద్వారా పరిశ్రమకు వచ్చినవారే. తారలందరూ ఆయనను నాన్నగారు అనేవారట.

తెలుగు చలనచిత్ర పితామహులలో ఒకరైన సి. పుల్లయ్యగారితో కొసరాజు మూడే సినిమాల్లో పనిచేసినా మణి పూసలలాంటి పాటలు వ్రాసారు. వీటిలో లవకుశ విశేషాలు ముందే చూసాం.

1966లో పుల్లయ్యగారు తీసిన దృశ్యకావ్యం శ్రీదేవి ప్రొడక్షన్స్ వారి పరమానందయ్య శిష్యుల కథ. ఇందులో టైటిల్ సాంగ్ లాంటిది, శిష్యులు అందరూ కలిసి పాడే పాట 'పరమగురుడు చెప్పినవాడు పెద్దమనిషి కాదురా...' ఈ సినిమా చూసినవారు ఈ పాటనిగాని, పాట ముందు వచ్చే సన్నివేశాలుగానీ మర్చిపోలేరు.

'పెద్ద' మనుషులు వస్తే గౌరవించాలని గురువుగారు ఉపదేశిస్తే, ఆ మాట పట్టుకుని, కన్నంవేసి వచ్చిన దొంగలను ఎత్తుగా పెద్దగా ఉండటం చూసి- మర్యాదగా ఆహ్వానించి దెబ్బతింటారు శిష్యులు.

దాంతో వారికి గురువుగారి బోధనమీద నమ్మకం సన్నగిల్లుతుంది. అప్పుడు పాడే పాట ఇది.

*పరమ గురుడు చెప్పినవాడు పెద్దమనిషి కాదురా*
*పెద్దమనిషి అంటేనే బుద్ధులన్నీ వేరురా*
*గుట్టుగ వెనకాల జేరి గోతులు తీసేవాడు*
*తిన్నగ రాత్రిళ్లు వచ్చి కన్నం వేసేవాడు*
*మాటలేమీ లేకుండా మూటలు గట్టేవాడు*
*పెద్దమనిషి వాడేరా కొద్దిమనిషి కాదురా ॥పరమ॥*

*దొంగ అంటే ఎవరురా? దొంగడు అనవలెనురా*
*డు ము వు లు చెప్పరా - వ్యాకరణం గొప్పరా*
*దొంగవాడ్ని దొరలాగా గౌరవించే దెట్లురా*
*తధికిణతక తకధోం అని వీపు చిట్లగొట్టరా*
*కళాంగుతకతత్తోం తళాంగుతకతత్తోం*
*తళాంగుతోం తళాంగుతోం తోం తోం ॥పరమ॥*

*పదపదపద పద సరిగా - మనము చేయునది సరిగా*
*సరిసరిగా రిగరిగపా సరిసరిగా దిగరిగపా గపగపదా పదపదసా*
*కచటతప గజడబగ - పచ్చడిబద్దలురా*
*నీకేం తెలుసును పోరా - నిమ్మకాయ పులుసురా*
*దబ్బకాయ పులుసురా*
*గురువుగారి కేమి తెలుసు గుమ్మడికాయ పులుసురా ॥పరమ॥*





ఇందులో గురువుగారు నేర్పే వ్యాకరణం, విభక్తులు, సంగీతం, వారిలో ఒకతనికి ఉండే తిండి యావ, ఇవన్నీ ఎంత అందంగా పొదిగి వ్రాసారో కొసరాజు. ఇది విన్న తర్వాత దొంగ అనాలా, దొంగడు అనాలా అనే సందేహం వస్తే ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. ఘంటసాల స్వర సారథ్యంలో పిఠాపురం, రాఘవులు మొదలైన వాళ్లు పాడిన ఈ పాట చూడటానికి కూడా భలే బాగుంటుంది.

శ్రీదేవి ప్రొడక్షన్స్ వారికే 1967లో సి. పుల్లయ్య తీసిన జానపదం భువన సుందరి కథ. ఇది, దీని తర్వాత వచ్చిన భామావిజయం ఆయన చివరి సినిమాలు.




కొసరాజు భువనసుందరి కథలో రెండు పాటలు వ్రాసారు. మొదటిది 'దేశ దేశముల తిరిగేవాళ్లమయ్యా'.

రెండో పాట 'ఎల్లి నాతో సరస మాడేనూ...' సాహిత్యం చూడండి. కొసరాజు వ్రాసిన, ఘంటసాల పాడిన పాటల్లో ఇది ప్రథమశ్రేణిలో ఉండే పాట.

ఇక్కడ నాయకుడు చంద్రసేనుడు (రామారావు) కథవశాత్తు పరకాయ ప్రవేశం నేర్చుకుని ఒక చాకలి తిప్పని శరీరంలో ప్రవేశిస్తాడు. తిప్పడు కూడా పరకాయ ప్రవేశం ద్వారా రాకుమారుని శరీరంలో ప్రవేశిస్తాడు.

అప్పుడు అతను తన అందానికి తనే మురిసి పోయి సంబరంగా పాడే పాట ఈ పాట.

ఇక్కడ కొసరాజు వాడిన పదాలు ఇదము సెడ్డోడినని, ఎడ్డి మోగమొడినని, మొన గాడి పిట్టనని, మోరెత్తి చూడటం, గుమ్మెత్తి పోవడం, చెప్పు కింద తేళ్ల వటం అనేవి ఎంత బాగుంటాయో.

చివర్లో ఎవడొశా ఈడు అనడం వ్యవహారిక ప్రయోగాలకు కావ్య గౌరవం కల్పించటంలో పరాకాష్ఠ.

తెరమీద నటులు పరకాయ ప్రవేశం చేస్తే, తెర వెనుక 'పరగాత్ర ప్రవేశం' ఘంటసాల చేసిన విధానం ఆయన మహా గాయకుడని ఎందుకంటారో మరోసారి గుర్తు చేస్తుంది. ఆ మాట, ఆ యాస, ఆ పలుకు విరుపు, ఆ నవ్వు అనితర సాధ్యాలు. వీడియో చూడకుండా ఆడియో వింటేగానీ ఇవి తెలియవు.

ఎల్లి నాతో సరసమాడేను అబ్బ
మల్లి మల్లి నన్నె సూసేను
తల్లో పూలుబెట్టి గళ్లకోకా గట్టి
సల్లంగ నా సాయకొచ్చెను ॥ఎల్లి॥

ఇదము పెద్దోడినని ఎగతాళి సేసేది
ఎడ్డిమొగమోడినని ఏమేమొ కూసేది
ఇయ్యాల గనక నా సొగసు సూసిందంటే- నాసామిరంగా
ఇరగబడి నవ్వి నా సెయ్యి గలిపేత్తాది
నవ్వు - ముద్దు ॥ఎల్లి

కులపోల్లు ననుసూసి గుమ్మెత్తి పోతారు
మొనగాడి పిట్టనని మోరెత్తి సూత్తారు
శిరిగంగ జాతర్లొ శివ్వాలు ఏత్తుంటే
ధిం తక్కదిన్న తక్కదిన్న ధీం తక్కదిన్న తక్కదిన్న
తకిట తధిన్న తకిట తధిన్న తకిట తధిన్న తకిట తధిన్న
మామ కూతుళ్లంత మత్తెక్కిపోతారు ॥ఎల్లి॥



తిప్పయ్యగాడంటే తిట్టినాళ్లంతాను
శెప్పుకిందా తేళ్లు అయ్యేరు ॥సైర॥
గొప్పగా సెప్పుకొని మురిసేరు
ఇంత సక్కనివోడు ఎవుడశా ఎవుడశా యీడని
సంతలో జనమంత సప్పట్లు కొట్టేరు
తిప్పయ్యకి జై ఎల్లి మొగుడు తిప్పయ్యకి జై ॥ఎల్లి॥



3

సి.పుల్లయ్యగారి కుమారుడు సి.ఎస్.రావు (చిత్తజల్లు శ్రీనివాసరావు) లవకుశ తీయడంలో తండ్రికి సహాయం చేశారు. మొదట్లో వేదాంతం రాఘవయ్య గారికి అసిస్టెంట్‌గా కూడా పని చేశారట.

రాశిలో తండ్రినీ గురువునీ మించిపోయిన సిఎస్ రావు సినిమాల్లో కొసరాజు పాటలు కొన్ని ఇంతకు మునుపు మంచి మనసుకు మంచి రోజులు (1958), ప్రతిజ్ఞాపాలన (1965), శభాష్ రాముడు (1959) సినిమాల గురించి ప్రస్తావించుకున్నప్పుడు చూసాం.

వీరిద్దరి భాగస్వామ్యంలో ఇంకా ఎన్నో మంచి పాటలు వచ్చాయి. మంచి మనసుకు మంచి రోజులు సినిమాలో పాటలు రెండు చూసి ఈ వ్యాసాన్ని ముగిద్దాం.

'మంచి మనసు కలిగి ఉండే భాగ్యమే భాగ్యం మంచి రోజు కలిసివచ్చే భాగ్యమే భాగ్యం...' పల్లెటూర్లలో సంక్రాంతి పాట.

మంచి మనసు కలిగి వుండే భాగ్యమె భాగ్యం
మంచిరోజు కలసివచ్చే భాగ్యమే భాగ్యం ॥మంచి॥

తొలకరిలో దుక్కిదున్నే భాగ్యమే భాగ్యం
పైరుపచ్చ పెరుగుతుంటె భాగ్యమె భాగ్యం
పాలుబారు పంటచేల భాగ్యమే భాగ్యం
పసిడి కుసుమవడ్లు పండు భాగ్యమె భాగ్యం ॥మంచి॥

సంక్రాంతి పండుగనాటి భాగ్యమె భాగ్యం
సన్నన్నం తిన్ననాటి భాగ్యమె భాగ్యం
పల్లెపడుచు చేసినట్టి భాగ్యమె భాగ్యం
పెళ్లికొడుకు దొరుకునట్టి భాగ్యమె భాగ్యం ॥మంచి॥

ముచ్చటైన ముగ్గులేసే భాగ్యమె భాగ్యం
గొబ్బెమ్మల పాటపాడే భాగ్యమె భాగ్యం
గోవుల పూజించే ఆ భాగ్యమె భాగ్యం
కోడెల సింగారించే ఆ భాగ్యమె భాగ్యం
భూదేవిని సేవించే భాగ్యమే భాగ్యం
బీదసాద నాదరించే భాగ్యమె భాగ్యం
పరులను పీడించని ఆ భాగ్యమె భాగ్యం
పదుగురిలో కలసి ఉండే భాగ్యమె భాగ్యం ॥మంచి



వేళగాని వేళలో ఊరు విడచి దూరంగా
కారెక్కి ఒంటిగా గాలమేయ వచ్చిన బూచీ నంగనాచీ

అనుకున్నదొక్కటి అయినది ఒకటి
బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్ట
గుట్టు నిముషములో తెలిసిందిలే
గుండె దిగజారి నిలిచిందిలే ॥అనుకున్న॥

చల్లనీ వెన్నెల కాస్తుంటే
చల్లగా యింట్లో నేనుంటే
తలుపుమూసి చెప్పకనే దాడేసిన
రాకాసి ఓ రాకాసీ ॥అనుకున్న॥

ఓ బస్తీ కిలాడీ నా పేరు పల్లెటూరి వస్తాదు రౌడి
నీ తెలివంతా జూసి నను గెలిచావా లేడి
చిక్కావుచేతిలో కేడి షోకైన లేడి ॥అనుకున్న॥

ఈ పాటలో ప్రతి పంక్తికి 'భాగ్యమే భాగ్యం' అన్న మాట చివర్లో వస్తుంది. శిల్పపరంగా ఇది ఒక అరుదైన విశేషం. మిగతా పాట అంతా కూడా పండగ వాతావరణం కళ్లకు కట్టేలాగా ఆహ్లాదంగా ఉంటుంది. 'పాలుబారు పంట చేల భాగ్యమే భాగ్యం' అన్న ప్రయోగం 'శ్రీలు పొంగిన జీవగడ్డయి పాలు పారిన భాగ్యసీమై వ్రాలినది ఈ భరత ఖండము భక్తి పాడర తమ్ముడా' అన్న రాయప్రోలు సుబ్బారావుగారి గీతాన్ని తలపిస్తుంది. పసిడి కుసుమ వడ్లు, సన్నన్నం తిన్ననాటి భాగ్యమే భాగ్యం అన్న మాట చూస్తే ఒకనాటి రైతు కుటుంబాల్లో చాలా ప్రాంతాల్లో వరి అన్నం ఎప్పుడో పండగలప్పుడు మాత్రమే తినేవారు అన్న సంగతి గుర్తుకు వస్తుంది. ఇక్కడ చెప్పిన అదృష్టాలలో 'పరులను పీడించని సౌభాగ్యమే భాగ్యము' ఉదాత్తమైన వ్యక్తీకరణ.

హీరో రాజు (రామారావు) రౌడీలాగా చెల్లెలు కాపురాన్ని చెడగొట్టే ఆడ కేడి రాణి (గిరిజ) పాత్రను బెదరగొట్టే సన్నివేశానికి రాసిన పాట 'అనుకున్నదొక్కటి అయినది ఒక్కటి...'

(సశేషం)






*Commercial complex leased to an Educational Institution located at MG Road is For Sale.*

***The complex contains 43,000 square feet on three floors. The monthly rent is $350,000.00 rs which will be increasing next year."The tenant will vacate in one year if desired. The property includes two acres of land with adequate parking and in a prestigious upcoming neighborhood. "The offering price is $15 million USA dollars. We will provide a mortgage to the qualified buyer with 30% down. The real estate taxes are $61,000.00 rs."The property was built in 1996 and in excellent condition."***

***"Interested parties please contact:***

**PRASAD MEDEPALLI**
(201) 364-7551. or email me at: vasanta07@gmail.com

కథ

# మూడుకోణాలు

* ఉణుదుర్తి సుధాకర్

మిలటరీ బూట్లు, మోకాళ్ల వరకూ మేజోళ్లు, ఖాకీ నిక్కరూ, అప్పటికే చెమటకి తడిసిన తెల్లచొక్కాతో వంగి గుడారం లోకి దూరిన ఆరడుగుల క్లార్క్సన్ దొర, తలమీది టోపీని రాటకి ఉన్న మేకుకి తగిలించి అక్కడ ఉన్న ఒకే ఒక కుర్చీ మీద నిటారుగా కూర్చున్నాడు. నేలమీదున్న మంచినీళ్ల కూజాని ఎత్తి వంచుకొని గడగడా తాగాడు. కూజాని కింద పెట్టి రుమాలుతో మొహం తుడుచుకొని ఎదురుగా టేబిల్ మీద ఉన్న రిజిస్టర్‌ని ముందుకి లాక్కున్నాడు. ఆనాడు రామయ్యపంతులు మేలుప్రతిలోకి ఎక్కించిన రీడింగ్స్‌ని చిత్తుప్రతితో సరిచూస్తూ పెన్సిల్‌తో టిక్కులు పెట్టడం మొదలుపెట్టాడు.





ఉణుదుర్తి సుధాకర్ మొదటి కథ **తారుమారు**. దాదాపు 15 కథలు రాశారు. కథాసంపుటి ప్రచురించారు.

చేతులు కట్టుకొని పక్కనే నిలబడ్డ రామయ్య ఊపిరి బిగపట్టి ఎండకి ఎర్రబడ్డ దొర మొహంలోకి ఆత్రుతగా చూస్తున్నాడు. అన్నిచోట్లా టిక్కులు పడితే ఆరోజుకి గండం గడిచినట్టే. ఒక చిన్న తప్పు దొర్లినా చివాట్లు తప్పవు. పెన్సిలు ముందుకి కదులుతోంది; టిక్కులు పడుతున్నాయి.

సరిచూడడం ముగించి, "వెల్‌డన్, రామయ్యా" అన్నాడు దొర. దొరకి కోపం వస్తే, 'రామయ్యా' అనడు; 'వాటీస్ దిస్, మిస్టర్ పంతులూ?' అంటాడు.

'హమ్మయ్య' అనుకుంటూ ఊపిరి పీల్చుకున్న రామయ్య పంతులు, "థాంక్ యు సర్," అన్నాడు.

మలేరియా బారినపడి మధ్యలో వెళ్లిపోయిన మెక్ఫెర్సన్ దొరయితే అన్నీ బాగున్నా 'వెల్‌డన్' అని చచ్చినా అనడు. 'హుం...' అని హుంకరిస్తాడు. క్లార్క్సన్ దొర మాత్రం అలాకాదు. పనులన్నీ అతను అనుకున్నట్లుగా జరిగిపోతున్నంత కాలం అందరి తోనూ మృదువుగానే మాట్లాడతాడు- ముఖ్యంగా సాయంత్రం పూట- ఒక మోతాదు రమ్ము లోపలికి వెళ్లాక.

ఉప్పు కలిపిన నిమ్మరసం గ్లాసుని ట్రేలో పట్టు కొని వంటవాడు కొండయ్య గుడారంలోకి ప్రవేశిం చాడు. పంతులువైపు ప్రశ్నార్థకంగా చూశాడు. 'ఎలా ఉంది పరిస్థితి?' అని దానర్థం. పంతులు కనుసైగ తోనే దొర వైపు సూచించాడు. 'దొర చేతికి నువ్వే ఇవ్వు,' అని తెలియజేస్తూ. గ్లాసు అందించి గాడి పొయ్య వైపు పరుగుతీసాడు కొండయ్య. ఎండు కట్టెలు మండుతూండగా పప్పుపులుసు మరుగుతూన్న వాసన గుడారానికి చేరుతున్నది. ఆకలవుతోంది. 'ఇప్పుడింక జమాఖర్చుల చిట్టా ఆవర్జా తీస్తాడు,' అను కున్నాడు పంతులు. అదే జరిగింది. మళ్లీ టిక్కులు పడుతున్నాయి. ఒక చోట పెన్సిలు ఆగింది. పంతులు మళ్లీ ఊపిరి బిగపట్టాడు.

"కట్టెలు తెచ్చే సవరవాళ్లకి నాలుగణాలు అను కున్నాం కదా, ఆరణాలు ఎలా అయింది?" అన్నాడు దొర తలెత్తకుండానే.

"పులి భయం. వాళ్లు ఇక్కడికి రామని మొండి కేశారు సార్! మంచిమాటలాడి ఒప్పించాను. అదనంగా మరో బేడ ఇవ్వక తప్పలేదు."

నిజమే. ఈ కేంపుకి వచ్చిన మొదటి రాత్రే పులి అరుపులు వినబడ్డాయి- మనసులో అనుకున్నాడు దొర. పెన్సిలు ముందుకి కదిలింది.

పద్దు చూడడం ముగించిన దొర రేకుగొట్టం లోంచి మ్యాపులు బయటకు తీశాడు.

ఇప్పుడింక భోజనం చేసి ఓ గంట కేంప్ కాట్ మీద కునుకు తీస్తాడు. ఆ గంటసేపే కేంపులో అందరికీ ఆటవిడుపు. అందరూ చెట్ల కిందికి చేరు తారు. కూలీలు పులీమేకా ఆడతారు. పొట్టిరాజు పేక దస్తా బయటకి తీస్తాడు. కొంతమంది నడుం వాలు స్తారు. ఈ కొండల్లో ఇంకో రెండు త్రిభుజాలు మాత్రం మిగిలాయి సర్వేకి. తరవాత మళ్లీ మైదానంలోకే. ఇంత హైరానా ఉండదు. అన్నీ సవ్యంగా జరిగిపోతే నెల్లాళ్లలో విశాఖపట్నం చేరుకుంటారు. ఆ తరవాత ఇంక నీడపట్టున ఆఫీసు పనే.

క్లార్క్సన్ దొరగాని తన పనిమీద మంచి రిపోర్టు ఇస్తే జీతం రెండు రూపాయిలైనా పెరుగుతుంది. ఈ దొర ఎవరిమీదా చెడ్డగా రాయడంటారు. ఏమవు తుందో మరి. అయినా ఇంతవరకూ తన పనిని మెచ్చు కుంటూనే ఉన్నాడు. రెండు చిన్న తప్పులు జరిగిన మాట వాస్తవమే. ఉపవాసం రోజునాడు కొండలెక్కి శోష వచ్చి, ఎండదెబ్బకి మొహం తిరిగి పడిపోయిన నాడు- కేంపులకి వచ్చేవాళ్లు ఇలా ఉపవాసాలని చెప్పి తిండి మానేస్తే ఊరుకొనేది లేదని దొర ఎగిరాడు. ఒక రోజు వంట చేసుకుంటూ చెయ్యి కాల్చుకొని మరుసటిరోజు కలం పట్టుకోలేకపోతే- "కొండయ్య అందరికీ వండుతున్నాడు కదా, మళ్లీ నీ వంట నువ్వే చేసుకోవడం ఏమిటి, అర్థం లేకుండా?" అని విసుక్కున్నాడు.

అయినా కొండయ్య చేతి వంట తను ఎలా తింటాడు? ఈ విషయం దొరకి అర్థం అయ్యేలా ఎలా చెప్పడం? ఇది జరిగినప్పుడు మెక్ఫెర్సన్ దొర పక్కనే ఉన్నాడు.

"ఈ నేటివ్స్ ఉన్నారే, కొన్ని విషయాల్లో మహా

మూర్ఖులు. వాదించి ప్రయో జనం లేదు,'' అని తన ముందే అనేశాడు. అవన్నీ ఈ దొర మర్చిపోయినట్టే ఉన్నాడు. రిపోర్టు రాసేనాటికి ఇతగాడి అభిప్రాయం ఎలా ఉంటుందో. జీతం పెరగకపోతే మాత్రం ఇబ్బందే. అసలే కరువు రోజులు, ధరలు చూస్తే మండి పోతున్నాయి.

మ్యాప్‌వైపు చూసస్తూనే ఉన్నట్టుండి, "రామయ్యా, మహేంద్రగిరి ఎత్తు అంచనా వేసి చూపించమని అడిగాను కదా? నాలుగురోజులైంది. ఇంకా కాలేదా? ఎలా లెక్కకట్టాలో చూపించాను కూడా. ఏమైంది? అర్థం కాకపోతే అడగాలి గాని ఊరు కుంటే ఎలా?'' అన్నాడు.

'చచ్చాన్రా భగవంతుడా,' అనుకున్నాడు పంతులు. "అంచనా కట్టాను సార్. మీరు తీరుబడిగా ఉన్నప్పుడు చూపిద్దామని...'' నసిగాడు.

"ఏదీ, చూడనీ.''

జంకుతూ తన పుస్తకాన్ని దొర ముందు పెట్టాడు.

"నేనిచ్చిన కొత్త త్రికోణమితి పట్టిక వాడావా?''

"అదే వాడాను సార్.''

మళ్లీ పెన్సిలు తీసాడు దొర. టిక్కులు. టిక్కులు. ఒకచోట ఆగి పెద్ద సున్నా చుట్టాడు.



"ఇదెక్కడి నుంచి వచ్చింది?''

పంతులు మేజా దగ్గరికి జరిగి పరికించాడు.

"ఓ అదా? ఉష్ణోగ్రతలో తేడాల మూలంగా రీడింగ్‌లో వచ్చే తేడాలని సరి చెయ్య డానికి... ''

"ఎవడు చెప్పాడు?''

"మెక్ఫెర్సన్ దొరగారు అలాగే నేర్పించారు సార్''

"అదంతా పాత పద్ధతి. సరే సవరణ ఎంత వచ్చింది?''

"సున్నా వచ్చింది సార్.''

"అద్గదీ. సరిగ్గానే వచ్చింది,'' అని దొర చిరు నవ్వు నవ్వాడు.

సున్నా రావడం కూడా శుభసూచకమే అని రామయ్య పంతులు గ్రహించాడు.

దొర ఉల్లాసంగా కుర్చీలో వెనక్కి చేరబడి, "పాతకాలపు థియోడలైట్‌లకి ఇలా లెక్కించడం అవ సరం. ఇప్పుడు మనం వాడే వాటికి కాదు. ఒకప్పుడు థియోడలైట్ అంటే వెయ్యి పౌండ్ల బరువు ఉండేది; పది పన్నెండుమంది మోసేవారు. నేను వాటిని చూశానుగాని, ఎప్పుడూ వాడలేదు. ఎవరెస్టుగారి ధర్మమా అని ఈ కొత్త పరికరం తయారైంది. నువ్వు వినే ఉంటావు ఆ కథ.''

రామయ్యపంతులికి ఆకలి జోరుగా వేస్తోంది. "లేదు సార్. చెప్పండి,'' అన్నాడు మర్యాద కోసం. మనసులో, 'ఈ కొండయ్యగాడు ఇంకా భోజనం గంట కొట్టడేమి చెప్మా,' అనుకున్నాడు.

దొర చెప్పకుపోతున్నాడు "ఎవరెస్టు దొర కృష్ణా గోదావరీ నదుల మధ్య ప్రాంతాల్లో సర్వే చేస్తూ జబ్బు పడి సెలవు మీద ఇంగ్లాండు వెళ్లిపోయాడు. వెళ్లిన వాడు ఇంట్లో కూర్చోకుండా పరికరాలు తయారుచేసే కంపెనీలతో సంప్రదించి కొత్త, తేలిక రకం థియోడ లైట్‌ని సృష్టించాడు.ఉష్ణోగ్రతలో మార్పుల్ని అధిగ మించే విధంగా ఉక్కు, ఇత్తడి పట్టీలని జోడించాడు. అంతేకాదు...''

ఇవేవీ పంతులు తలకెక్కడం లేదు. వంటల వాసనలు జోరుగా వస్తున్నాయి. నిలబడి నిలబడి కాళ్లు నెప్పులు పెడుతున్నాయి. 'భగవంతుడా, ఏమిటీ సాధనం? అయినా ఈ దొరలు కూడా విచిత్రంగా ఉంటారు. సెలవులో వెళ్లినా డిపార్టుమెంటు పనుల మీద తిరుగుతూంటారు,' అనుకుంటూ ఉండగానే, భోజనం గంట మోగింది.

దొర కథ చెప్పడం ఆపి లాగ్ బుక్ తీశాడు. సూర్యనారాయణరాజు (అంటే పాడుగురాజు) బృందం బేస్‌లైన్ రెండో చివరకి వెళ్లడానికి సిద్ధంగా ఉంది; ఈరోజు భోజనాలు కాగానే బయలుదేరు తుంది. ఇదే నేటి లాగ్ బుక్‌లోని ప్రధానాంశం. తను

రాసినదంతా శ్రద్ధగా చదివి సంతకం పెట్టాడు దొర.

"ఇంకేమైనా చెప్పవలసినది ఉందా?" అని అడిగాడు.

పొట్టిరాజు (అనబడు సత్యనారాయణరాజు) ఆరోజు పొద్దున్నే నీళ్లు మోసే కమాటి సవరపిల్ల చెయ్యి పట్టుకుని పొడుగురాజు చేత చివాట్లు తిన్న సంగతి చెబుదామని నోటిదాకా వచ్చింది. ఉల్లాసంగా ఉన్న దొరకి కోపం తెప్పించడం ఇష్టంలేక ఊరుకున్నాడు. ఈసారికి వదిలేద్దాంలే అనుకున్నాడు.

"ఇంకేమీ లేదు సార్."

"ఇంక నువ్వు వెళ్లొచ్చు," అని సమావేశం ముగించాడు దొర.

సరిగ్గా అప్పుడే ఆ విపత్తు జరిగింది.

పక్షుల కోలాహలం, రెక్కల టపటప, పరుగెత్తుతోన్న మనుషుల పదధ్వని, చప్పట్లు, కేకలు; వీటితో లోయ యావత్తూ మార్మోగిపోయింది. దొరా, పంతులూ గుడారంలోంచి బయటకి ఉరికారు.

తమ ప్రయాణానికి పొడుగురాజు బృందం సిద్ధం చేసుకున్న చెక్కపెట్టెలూ, తాళ్ల మోపులూ, బల్లచెక్కలూ, రాటలూ, జెండాలూ, మూట కట్టిన గుడారం- ఇవన్నీ బయట పేర్చి ఉన్నాయి. కూలీలు కొందరు ఒక కోతి మూకని వెంట తరుముతున్నారు. మరికొందరు గుట్ట అంచున చేరి కిందకి చూస్తున్నారు. వాళ్లల్లో ఇద్దరు రాజులూ ఉన్నారు. విషయం ఏమిటంటే థియోడలైట్‌ని స్టాండుతో సహా కోతులు గుట్ట కిందకి లోయలోకి పడదోసాయి.

దొర ఉగ్రరూపం దాల్చాడు. ఇద్దరు రాజుల్నీ చెడామడా తిట్టాడు. 'బ్లడీ ఫూల్స్!' అన్నాడు. "సామాన్లకి కాపలా ఉండాల్సిన మనిషి ఏమయ్యాడు?" అని గద్దించాడు.

"భోజనం తెచ్చుకోవడానికి వెళ్లాడు సార్," అన్నాడు పొడుగురాజు.

"అయినా మీ ఇద్దరిలో ఒకరు ఇక్కడ ఉండాలి కదా. కూలీకి అప్పజెప్పి ఎలా వెళ్లిపోయారు?" జవాబు లేదు.

"రెండో థియోడలైట్ లేకుండా సర్వే ఎలా అవుతుంది? కొత్తది రావాలంటే కలకత్తా నుంచో, చెన్నపట్నం నుంచో రావాలి. కనీసం నెల్లాళ్లు పడుతుంది. వర్షాకాలం వచ్చేస్తోంది. అయినా ఈ కేంపులో బొత్తిగా క్రమశిక్షణ లేకుండా పోతోంది. సర్వే అంటే ఏమనుకుంటున్నారు? పిక్నిక్ అనుకుంటున్నారా? చూస్తూ ఉండండి. మీ ఇద్దరి ఉద్యోగాలూ ఊడపీకించేస్తాను. ఇవాళే మీమీద రిపోర్ట్ రాసేస్తాను..."

పొడుగురాజు ధైర్యం చేసి, "మరమ్మత్తు అవుతుందేమో చూద్దాం సార్," అన్నాడు.

"నా బొంద అవుతుంది. లోయలోకి దొర్లిపడి ఎన్ని ముక్కలయిందో... థియోడలైట్ అంటే ఎంత సున్నితమైన పరికరమో ఏమైనా తెలుసా? స్టుపిడ్, ఇర్రెస్పాన్సిబుల్ ఫెలోస్... యూ, పంతులూ, లాగ్ బుక్ తీసుకురా," అంటూ గుడారం వైపు నడిచాడు క్లార్క్సన్ దొర.

పొట్టిరాజు పొడుగురాజు కేసి తిరిగి, "అన్నయ్యగారూ, మరమ్మత్తు చేయిద్దాం. నేను లోయలోకి దిగి తీసుకొస్తాను," అన్నాడు.

జవాబు కోసం ఎదురుచూడకుండా నలుగురు కూలీలని వెంటబెట్టుకొని గబగబా లోయలోకి దిగిపోయాడు.

దొర ప్రాపకం కోసం ఈ పొట్టిరాజు అతిగా ప్రవర్తిస్తున్నాడు అనుకున్నాడు రామయ్య దొర వెంట నడుస్తూ. గుడారం దగ్గర ఆగి క్లార్క్సన్ దొర రామయ్యతో ఇలా అన్నాడు: "అందర్నీ భోజనాలు చేసి తొందరగా రమ్మను. నువ్వూ వెళ్లు. నా భోజనం ఇక్కడికే తీసుకురమ్మని కొండయ్యకి చెప్పు."

వంట చేసుకోవడానికి సమయమూ, ఓపికా రెండూ లోపించడంతో కొండయ్య వంట తినక తప్పలేదు రామయ్యకి. పైగా కొండయ్య వంట రుచిగా ఉన్నట్టనిపించింది. "పంతులుగారూ, మీరు తింటానంటే రేపట్నుంచి మీకోసం వేరే గిన్నెల్లో వండుతాను," కొండయ్య స్వయంగా చేసిన సూచనతో పరిష్కారం దొరికింది. ఆనాటితో స్వయంపాకానికి స్వస్తి చెప్పాడు.

భోజనాలు కానిచ్చేసరికి పొట్టిరాజు బృందం థియోడలైట్‌ని మోసుకుంటూ గుట్టమీదికి చేరు



కున్నారు. ప్రయాణ సన్నాహంలో భాగంగా పొడుగు రాజు స్వయంగా దుర్భిణిని గుడ్డలతో చుట్టి కాన్వాస్ తొడిగినందువల్ల అంతగా విధ్వంసం జరగదని కూలీలు తీర్మానించారు.

స్టాండు ధ్వంసం అయింది. మంచి వడ్రంగి దొరికితే తాత్కాలికంగా దాన్ని మరమ్మత్తు చేయించడం పెద్ద కష్టం కాదన్నాడు దొర. దుర్భిణిని దొరే స్వయంగా విప్పదీసి గుడారంలోకి తీసుకుపోయాడు. దాన్ని పూర్తిగా విడదీశాడు. ఈ విద్యలన్నీ దొరకి ఎలా తెలుసా అని రామయ్య ఆశ్చర్యపోయాడు.  పొడుగు రాజు దొరకి సాయం చేస్తున్నాడు. గుడారంలో వాళ్లు ముగ్గురే. బయట నిలబడ్డ కూలీలూ, పొట్టిరాజు ఆత్రుతగా లోనికి చూస్తున్నారు.

దుర్భిణి తాలూకు రేకుగొట్టం సొట్టలు పడింది. చిగురున ఉండే పెద్ద భూతద్దం పగిలిపోయింది. అయితే అదే కంపెనీవారి భూతద్దం ఒకటి విడిభాగాల పెట్టెలో దొరికింది. స్టాండుకి దుర్భిణీని అమర్చే ఉక్కు కడ్డీ మాత్రం బాగా వొంగిపోయింది. ఉష్ణోగ్రత మార్పుల్ని సరిచేసే ఇత్తడి, ఉక్కు సమ్మిళిత పట్టీ కూడా వొంగినట్టు అనుమానం కలిగింది దొరకి. అయితే అది కంటికి తెలియరావడం లేదు.

"సార్, సవర గూడెంలో ఒక ములి సవరవాడున్నాడు. నేను వెళ్లి వొంపులు సరిచేయిస్తాను," అన్నాడు పొడుగురాజు.

"ములి సవర అంటే?"

"అంటే కమ్మరివాడు. అయితే అతను వడ్రంగి పని కూడా చేస్తాడు. స్టాండు కూడా మరమ్మత్తు చేయించేస్తాను- తమరు అవునంటే. రేపటికల్లా అయిపోతుంది."

'ఒక కొండవాడు ఇంత సున్నితమైన పరికరాన్ని మరమ్మత్తు చెయ్యడం ఏమిటి?' అని మనసులో అనుకున్నాడు దొర. అయినా ఇంక చేసేది మాత్రం ఏముంది? కొత్త పరికరం కోసం నెలో రెండునెల్లో ఎదురుచూసే బదులు ప్రయత్నించి చూస్తే నష్టం లేదు అనుకున్నాడు. ఈ వర్షాకాలం ఒకటి దగ్గర పడుతోంది. ఏదో ఒక విధంగా ఈ వేసవిలోనే సర్వే పూర్తి కావాలి.

"అలాగే రాజూ, కాని ఆ కొండవాడు ఏం చేస్తాడో! నేను కూడా దగ్గర ఉండి చూస్తాను."

ఇద్దరు రాజుల్నీ, నలుగురు కూలీలనీ వెంట బెట్టుకొని హుటాహుటిన సవర గూడేనికి బయిల్దేరాడు దొర. విప్పసారా బాగా తాగి మంచి నిద్రలో ఉన్న ములి సవర డుంబ్రిని లేపితే, కసిరి పొమ్మన్నాడు. తెలుగు మాట్లాడగల గూడెం పెద్దని కలుసుకొని కాళ్లు పట్టుకున్నంత పనిచేస్తేగాని లేచి రాలేదు. సరి చెయ్యవలసిన కడ్డీలనీ, మరమ్మత్తు చెయ్యవలసిన స్టాండునీ ఓ చూపు చూసి, "రేపు రండి," అని మళ్లీ వెళ్లి పడుకున్నాడు. పొట్టిరాజు అప్పుడొక పరిష్కారం సూచించాడు. "వీడికి మరికొంచెం విప్పసారా పోయిస్తే లేచి కూచుంటాడు," అన్నాడు. అదేమంత మంచి మార్గంలా తోచలేదు దొరకి. కాని చివరికి అదే పని చేసింది.

డుంబ్రి గుడిసెలో ఉన్న పనిముట్లు పురావస్తు ప్రదర్శనలో ఉండాల్సినవిగా కనిపించాయి దొర కంటికి. అక్కడున్న వాయిద్యాలని చూస్తే వాటిని తయారుచేసే పని కూడా డుంబ్రి నైపుణ్యంలో భాగం అని బోధపడింది.

అయితే వొంపు తీరిందీ లేనిదీ సరిచూడగల కుదురుమట్టం లాంటిదేదీ అగు పడలేదు. సుత్తితో కడ్డీలని మోదినప్పుడల్లా ఆ దెబ్బలు నేరుగా దొర

గుండెకి తగిలినట్టనిపించి బాధించాయి. గోడకి తగిలించి ఉన్న ఒక తీగ వాయిద్యాన్ని డుంబ్రి తీసే సరికి దొర కంగారుపడ్డాడు. ఇప్పుడిది వాయిస్తాడా ఏమిటి? అసలే తాగి ఉన్నాడు- అనుకున్నాడు.

వాయిద్యపు తీగెని బిగదీసి కడ్డీలని దాని మీద సున్నితంగా నడిపించాడు. స్వదేశంలో భారీ యంత్రాల అలైన్‌మెంట్ కోసం పియానో తీగెలు వాడే పద్ధతి గుర్తుకొచ్చింది క్లార్క్సన్‌కి. ఆ తరవాత డుంబ్రి వెనకాతల ఉన్న నూనె దీపపు వెలుగును గమనిస్తూ- ఎంతమాత్రం ఖాళీ కనిపించంతవరకూ సుత్తితో చిన్నగా మోదాడు- మళ్లీ మళ్లీ సరిచూసాడు. దొర నిర్ఘాంతపోయాడు. ఈ పద్ధతిని ఈమధ్య ఇంగ్లాండులో తరచూ వాడుతున్నారు. ఇదే ఆప్టికల్ అలైన్‌మెంట్. చివరికి డుంబ్రి తన తల నుండి ఒక వెంట్రుకని పీకి తీగెకీ కడ్డీకీ మధ్య దూర్చే ప్రయత్నం చేశాడు. అది ఎక్కడా దూరలేదు. అంటే వెంట్రుక వాసి వొంపు కూడా లేదన్నమాటేగా. 'ఇది పనిచేస్తుంది,' అని దొరకి నిబ్బరం కలిగింది.

"స్టాండుని రేపు బాగుచేస్తాను ఇంక బయల్దేరండి," అని గూడెం పెద్ద ద్వారా చెప్పించాడు డుంబ్రి. దొర ఆనందం పట్టలేక డుంబ్రికి షేక్ హ్యాండ్ ఇచ్చాడు. భుజం తట్టాడు. కౌగలించుకున్నంత పని చేశాడు.

"ఏమివ్వమంటాడో కనుక్కో," అన్నాడు పొట్టి రాజుతో.

ఇంగ్లీషు, తెలుగు, సవర భాషల్లో సంప్రదింపులు జరిగాయి. చివరికి పొట్టిరాజు దొరతో, "ఉప్పు కావాలంటున్నాడు సార్," అన్నాడు.

"ఉప్పా?"

"అవున్సార్ ఉప్పే. కొండవాళ్లకి ఉప్పే బంగారం. సంతల్లో కొంటారు. బోలెడు ఖరీదు."

ఆ మర్నాడు స్టాండు కూడా వచ్చింది. వెంటనే దొర థియోడలైట్‌ని మునుపటి స్థానంలో ఉంచి మహేంద్రగిరి శిఖరపు కోణాన్ని కొలవగా కొద్దిపాటి సవరణలతో సరిగ్గా సరిపోయింది. దొర ఆనందానికి అవధులు లేవు. మిరపకాయి టపాలో పర్లాకిమిడి రాజావారికి ఉత్తరం పంపించమనీ గూడెం పెద్దకి ఒక బస్తాడు ఉప్పు అందజేసే ఏర్పాటు చెయ్యమని అందులో రాయమనీ రామయ్యపంతుల్ని ఆదేశించాడు. పర్లాకిమిడి రాజావారు తమ బంధువైన టెక్కలి రాజాకి ఈ పని పురమాయించారు. నౌపడా ఉప్పు గల్లీల నుండి బయిల్దేరిన ఉప్పు బస్తా రెండు వారాల్లో గూడెం చేరింది.

మరో రెండు వారాల్లో క్లార్క్సన్ బృందం సర్వే ముగించి విశాఖపట్నం చేరుకుంది.

*

క్లార్క్సన్ దొర కలకత్తాలోని సర్వే ఆఫ్ ఇండియా వారి ముఖ్య కార్యాలయానికి పంపిన తన అంతిమ నివేదికలో ఈ విధంగా తన అనుభవాలని క్లుప్తీకరించాడు:

శ్రీరంగపట్టణంలో టిప్పుసుల్తాను పై కుంఫిణీ సేనలు ఘనవిజయం సాధించిన కొద్దికాలానికే ఎంతో దూరదృష్టితో కల్నల్ విలియం లాంబ్టన్ మహాశయుడు ప్రతిపాదించగా లార్డు వెల్లెస్లీగారు ఆమోదించి శ్రీకారం చుట్టినటువంటి 'ది గ్రేట్ ట్రిగొనోమెట్రికల్ సర్వే ఆఫ్ ఇండియా' (జీ.టీ.ఎస్.) యొక్క నాలుగవ, అంతిమ దశ విజయవంతంగా పూర్తయిందని తెలియజేయుటకు నాకెంతో ఆనందంగా ఉన్నది.

ఈ బృహత్ కార్యాన్ని పూర్తిచేయడానికి మన సంస్థకు అరవై ఏళ్లు పట్టినప్పటికీ ఘనత వహించిన విక్టోరియా మహారాణిగారి ప్రభుత్వంవారు నియమించిన ఉత్తమ శ్రేణి నాయకత్వం- జార్జి ఎవరెస్ట్ గారు, ఆండ్రూ వాఘ్‌గారూ, నేటి అధిపతి కల్నల్ వాకర్‌గారూ- ఇంకా ఇతర హేమాహేమీలు ఏర్పరిచిన మార్గంలో నడవడం వల్ల నా బోటివాడి పని సుసాధ్యం అయింది.

నాకు అప్పగించిన సర్వే ప్రాంతం పూరీ నుండి వైజాగపటేమ్ వరకూ- ప్రధానంగా తూర్పుతీరం వెంబడే విస్తరించి ఉన్నది. తూర్పు కనుమల్లో మహేంద్రగిరి చుట్టు పక్కల ఉన్నటువంటి మూడు త్రిభుజాలు మాత్రమే ఈ సర్వేలోని కొండ ప్రాంతాలు.

అయితే కెప్టన్ మెక్ఫర్సన్‌కి మలేరియా సోకి

నందున మొత్తం బాధ్యత నాపైన పడింది. నేటివ్స్‌కి అనగా స్థానిక భారతీయులకు ఎక్కువ బాధ్యతలను అప్పగించి పర్యవేక్షించవలసివచ్చింది. ఇది నాకు కొత్త అనుభవం. అయితే అప్పటికే కెప్టన్ మెక్ఫెర్సన్‌గారు ఈ విషయం మీదా ఇంకా అనేక ఇతర విషయాల మీదా నాకు ఎన్నో సూచనలు చేసి ఉన్నారు. అవన్నీ కూడా నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఇందుకు గాను నేను కెప్టన్ మెక్ఫెర్సన్‌గారికి సదా కృతజ్ఞుడను.

అన్ని స్థాయిల్లోనూ పనిచెయ్యడానికి ఇంగ్లాండు నుండి మన మనుషుల్ని రప్పించడం అంటే చాలా ఖర్చుతో కూడుకున్నదే కాకుండా ఆచరణసాధ్యం కాదు గనకనూ, మరోవైపు మనకు నిధుల కొరత తీవ్రం గా ఉన్నందునా ఎప్పటికప్పుడు వీలైనంత మేరకు స్థానికుల చేత కనీసం దిగువస్థాయి పనులు చేయించ గలగాలని మన సంస్థలోని పెద్దలు చెబుతూ వస్తు న్నారు. అందుచేత ఈ విషయంలో నా అనుభవాలను క్లుప్తంగానైనా ఇక్కడ నమోదు చేయుట ఉపయోగ కరంగా ఉంటుందని భావిస్తున్నాను.

నా బృందానికి సంబంధించి ముగ్గురు వ్యక్తుల గురించి పేర్కొనడం అవసరం. నిజానికి మూడవవ్యక్తి బృంద సభ్యుడు కూడా కాదు. అయితే అతని ప్రస్తావన ఎందుకు అవసరం అనేది మీరే గ్రహించగలరు.

రామయ్యపంతులు అని పిలువబడే వెంక ట్రామయ్య పంతులు ఈ బృందంలో రైటర్‌గానూ, రికార్డిస్టుగాను వ్యవహరించాడు. కొంచెం భయం గానూ చాలా అయిష్టంగానూ సర్వేపనికి వచ్చాడు.



స్థానిక యాసతోనైనా ఇంగ్లీషు బాగా మాట్లాడ తాడు; అంతకన్నా ముఖ్యంగా ఎక్కువ తప్పులు లేకుండా రాస్తాడు. నకళ్లు తొందరగా తయారు చేస్తాడు. మంచి దుబాషీ కూడా. ఒకమాదిరి లెక్కలు చెయ్యగలడు. ఏదైనా ఒక సారి చూపిస్తే అదే విధంగా చేసుకు పోతాడు. జమాఖర్చులూ చిట్టా ఆవర్జాలూ బాగా రాస్తాడు. నమ్మదగినవాడు. స్వతహాగా క్రమశిక్షణ ఉన్నవాడు. అయితే సాంకేతిక పరిజ్ఞానం తక్కువ. నేర్చుకొనే ప్రయత్నంలో లోపం ఉన్నది. ఇతని చదువులో భాషకి ఉండిన ప్రాధాన్యత శాస్త్రపరిజ్ఞానానికి లేకపోవడం ఒక కారణం కావచ్చు. ఏది ఏమైనా ఒక మంచి దుబాషీగా, రికార్డిస్టుగా మనకు ఉప యోగపడతాడు. ఇతని జీతం నెలకు మూడు రూపాయిలు పెంచవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

ఇక రెండవవ్యక్తి సూర్యనారాయణరాజు. ఇతను సహజసిద్ధమైన నాయకుడు. అందరికీ ఇతనంటే గౌరవం. ముఖ్యంగా కూలీలకి. ఇతను తిట్టినా వాళ్లు పడతారు. ఎందుకంటే ఎప్పటికప్పుడు వాళ్ల బాగోగులు విచారిస్తాడు. పదిమందిని కూడగట్టి పని సక్రమంగా నిర్వహించడంలోనూ, ఏవైనా ఇబ్బందులు వస్తే ఎదుర్కోవడంలోనూ దిట్ట, సాహసి. గుర్రపుస్వారీ బాగా చేస్తాడు. థియోడలైట్‌తో రీడింగ్ తప్పులు లేకుండా తీసుకోవడం తొందరగా నేర్చుకున్నాడు. సెక్స్‌టెంట్ వాడడం ఇంకా చేతకాదు. స్వయంగా తన చేతులతో పనిచేస్తాడు. యంత్రాలన్నా, పరికరాలన్నా మంచి ఆసక్తి. లెక్కలు ఒక మాదిరిగా చేస్తాడు. ఇంగ్లీషు పరవాలేదుగాని ఇంకా కృషి చెయ్యాలి. ఇతనికి ప్రేరణ కలిగించే పని మనం ఇవ్వలేకపోతే మాత్రం నిరుత్సాహపడతాడు. ఇతన్ని కటక్‌లోని మన ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కి ఆరు నెలలబాటు పంపాలని కోరుకుంటున్నాను.

ఈ బృందం విజయవంతంగా పని ముగించు కొని తిరిగి రావడానికి కారకుడైన మూడవ వ్యక్తి డుంబ్రి అనబడే ఒక సవరజాతి కొండమనిషి. ఇతని చేతిలో ఉన్న నైపుణ్యం నమ్మశక్యం కాదు. నేను స్వయంగా చూశాను కాబట్టే నమ్మగలిగాను. ఎక్కడో మారుమూల కొండల్లో, ఒక తాగుబోతు బికారి తన అతి పురాతనమైన పనిముట్లతో, పియానో వైర్ పద్ధతినీ, ఆప్టికల్ పద్ధతినీ ఏకకాలంలో వినియోగించి ధ్వంసమైన థియోడలైట్‌ని ఒకపూటలో మరమ్మత్తు

చేశాడంటే- అది ఒక అద్భుతం తప్ప వేరొకటి కాదు. ఇందుకుగాను డుంబ్రి కోరుకున్న ప్రతిఫలం ఒక బస్తాడు ఉప్పు. ఇతనికి ఇంగ్లీషు మాట అటుంచి, సవరభాష తప్ప తెలుగుగాని, ఓఢ్రంగాని రావు. ఎవరెస్ట్ మహాశయుడు సర్వేలకి పోయినప్పుడల్లా మరమ్మత్తుల కోసం చెన్నపట్నానికి చెందిన వాచీ మేకర్ సయ్యద్ మీర్ మొహ్సిన్ హుసైన్‌ని వెంట తీసుకుపోవడం మనకు తెలుసు. ఇంగ్లీషు రాకపోయినా ఆయన చీఫ్ ఇన్‌స్ట్రుమెంట్ మేకర్‌గా పదోన్నతికి పొందడానికి కారకుడు కూడా ఎవరెస్ట్‌గారే. డుంబ్రిలో మరొక సయ్యద్ మీర్ మొహ్సిన్ హుసైన్ నాకు కనిపించాడని చెప్పగలను. మన ప్రభుత్వం వారు ఈ దేశంలో ప్రవేశపెడుతూన్న యంత్ర పరికరాలకు, వాటి మెయిన్‌టెనెన్సుకీ సరిగ్గా ఇటువంటి వ్యక్తుల అవసరం ఎంతైనా ఉన్నది. అయితే వీరికి ఎలా తర్ఫీదు ఇవ్వాలి, ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై నావద్ద ప్రస్తుతం ఎటువంటి సూచనలూ లేవు. ఇది ఆలోచించవలసిన విషయం.

త్రికోణమితి నిష్పత్తులు ఈ దేశంనుండే అరబ్బుల ద్వారా యూరోపు చేరాయి. వాటినే మెరుగుపరచి ఈ సర్వేలలో మనం వాడుతున్నాం. మరిక్కడ ఆ శాస్త్రాలన్నీ ఎటుపోయాయో అనే సందేహం నాకు తరచూ కలుగుతుంది. శాస్త్రాల పునాదిని మళ్లీ నిర్మిస్తే పైన చెప్పిన వ్యక్తుల్లాంటి వాళ్లు మనకు ఎంతో ఉపయోగపడతారు. ప్రస్తుతానికి ఇక్కడి పరిస్థితి ఎలా ఉందంటే- నైపుణ్యం ఉన్నచోట శాస్త్రం లేదు; శాస్త్రం ఉన్న చోట నైపుణ్యం లేదు. ఇక్కడి చదువుల్లో శాస్త్రం, నైపుణ్యం- రెండూ లేవు. మన సంస్థ విషయానికి వస్తే కటక్‌లో మాదిరిగా వైజాగపటేమ్‌లో కూడా స్థానికులను సర్వేయర్లుగా తయారుచేసే ట్రైనింగ్ స్కూల్ స్థాపిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. అటు రహదారుల విభాగం నుండీ ఇటు రైల్వేవారి నుండీ సర్వేలు చేబట్టమని అభ్యర్థనలు వస్తూనే ఉన్నాయి. మందీమార్బలం లేక వాటిని ఆమోదించలేకపోతున్నాం. ఇటువంటి స్కూలు గనక స్థాపిస్తే అక్కడ నుండి వచ్చే సర్వేయర్‌లు వారికీ ఉపయోగపడతారు.



చివరిగా స్థానికుల పనితీరు గురించి. మొదట నేను తెలుసుకున్న విషయం ఏమంటే- కూలీలైనా ఒవర్సీర్‌లైనా వీళ్లకు తెలివితేటల్లో ఎటువంటి లోటుపాట్లుగానీ తేడాలుగానీలేవు. భయం, భక్తీ అందరికీ ఎక్కువే. కొద్దిమందిని మినహాయిస్తే వీళ్లను సదా అజమాయిషీ చేస్తూ ఉండాలి. ఇది నా పని, ఎవరు చూస్తున్నా, చూడకపోయినా నేను ఒప్పుకున్న ప్రకారం చేసుకుపోవాలి అనే ఆలోచన తక్కువ.

❋

క్లార్క్సన్ సమర్పించిన నివేదికని ముఖ్య కార్యాలయం ఆమోదించింది. అతని సూచనల్ని అమలుపరచింది.

హిమాలయాల్లోని అత్యున్నత శిఖరానికి ఎవరెస్టు దొర పేరు పెడుతున్నట్లుగా 1865లో ప్రభుత్వం ప్రకటించినప్పుడు విశాఖపట్నం ఆఫీసులో మిఠాయిలు పంచారు. దొరలు పార్టీ చేసుకున్నారు. 1897లో ఆఫీసు సూపర్నెంటుగా రామయ్యపంతులు రిటైరయ్యేనాటికి రాజమండ్రివద్ద గోదావరి మీద రైల్వే వంతెన కట్టారు; జయపురానికి ఘాట్‌రోడ్డు పడింది; మన్యం, ఏజెన్సీ ఘాట్‌రోడ్లకు సవివరమైన సర్వేలు మొదలయ్యాయి; సూర్యనారాయణరాజు ఉద్యోగం మానేసి పెద్ద రైల్వే కాంట్రాక్టర్‌గా మారి కోటీశ్వరుడయ్యాడు.

మొత్తం మీద ఉత్తరాంధ్ర, దక్షిణ ఓడిశా ప్రాంతాల్లో అంతకుముందులేని కదలిక ఒకటి మొదలయ్యింది.

అన్నట్టు డుంబ్రి ఏమయ్యాడో తెలియలేదు. అతనుండే ప్రాంతాల్లో కదలిక మొదలవ్వడానికి చాలాకాలమే పట్టింది. ❋

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

**CURIE LEARNING**
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

శ్రీ అట్లూరి & జలపతి

# టమోటో కర్రీ... కలెక్షన్లకు నో వర్రీ!

ప్రతివారం మూడు, నాలుగు సినిమాలు విడుదలవుతున్నాయి. అనేక సినిమాలు పోటీపడుతున్నాయని అంటే అర్థం ఏంటి? వ్యాపారం ఎంతగా పుంజుకుందో అనే కదా! తెలుగు సినిమా నిజంగానే బౌన్స్ బ్యాక్ అయింది. శివరాత్రినాడు కూడా ప్రేక్షకులకు జాగారం చేసేందుకు అనువుగా మూడు స్ట్రెయిట్ తెలుగు సినిమాలు, ఒక డబ్బింగ్ మూవీ విడుదలయ్యాయి. పూర్తి కామెడీ ఎలిమెంట్స్‌తో జాతిరత్నాలు సినిమా రాగా... తండ్రికొడుకుల సెంటిమెంట్‌తో గాలి సంపత్, వ్యవసాయం కాన్సెప్ట్‌తో శ్రీకారం సినిమాలు వచ్చాయి. మరి ఈ సినిమాలు ఎలా ఉన్నాయి? వాటి రిజల్ట్ ఏంటి?



### జాతిరత్నాలు... నవ్వులతో జాక్ పాట్

శివరాత్రి కానుకగా విడుదలైన వాటిలో ది బెస్ట్ మూవీ... ది బిగ్ హిట్ మూవీ... జాతిరత్నాలు.

జోగిపేటలో ఉండే నవీన్, ప్రియదర్శి, రాహుల్ ఆవారాలుగా పేరు తెచ్చుకుంటారు. నవీన్ తండ్రికి జోగిపేటలో లేడీస్ ఎంపోరియం ఉంటుంది. కానీ అందరూ తనని లేడీస్ ఎంపోరియం శ్రీకాంత్ అని పిలుస్తుండడం, తనని ఎవరూ గౌరవించకపోవడంతో హైదరాబాద్ వెళ్లి ఉద్యోగం సంపాదించాలను కుంటాడు. అతనితో తోకలా ఇద్దరు ఫ్రెండ్స్ కూడా చేరుతారు. ఈ క్రమంలో హైదరాబాద్ వెళ్లిన తర్వాత ఫరియా అబ్దుల్లాతో ప్రేమలో పడతాడు నవీన్.

ఓ సందర్భంలో మినిస్టర్ బర్త్ డే పార్టీకి వెళ్లిన ఈ ముగ్గురు, అదే మినిస్టర్ హత్యాయత్నం కేసులో ఇరుక్కుంటారు. ఆ కేసు నుంచి వీళ్లు ముగ్గురు ఎలా బయటపడ్డారనేది స్టోరీ.

కథగా చెప్పుకోవాలంటే ఏమీలేదు. కథనం కూడా అప్పుడెప్పుడో వచ్చిన మనీ, మనీ మనీ వంటి చిత్రాల తరహాలోనిదే. కానీ ఈ సినిమాలో బాగా వర్క్ అవుట్ అయింది కామెడీ. సినిమా ఆసాంతం నవ్వు తూనే ఉంటాం. ఒక జోక్ అవగానే ఇంకోటి, అది పూర్తి కాగానే మరోటి. కథ, కథనాల కన్నా కామెడీ మీద ఫోకస్ పెట్టాడు దర్శకుడు అనుదీప్. ఆ విషయంలో 100 శాతం సక్సెస్ అయ్యాడు. పైగా, డబుల్ మీనింగ్ డైలాగుల కామెడీ కాదు.

హీరోగా నటించిన నవీన్ పొలిశెట్టి ఇరగదీశాడు అనడం కరెక్ట్. అతని కామిక్ టైమింగ్ మామూలుగా లేదు. నవీన్‌కి అద్భుతమైన సపోర్ట్ ఇచ్చారు అనేక చిత్రాల్లో ఇప్పటికే తమ సత్తా ప్రూవ్ చేసుకున్న రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి. అందుకే బాక్సాపీస్ షేక్ అయింది, కలెక్షన్లు కాక రేపుతున్నాయి.



సినిమాలో లాజిక్ లేదు. నటీనటుల కామిక్ టైమింగ్ సరిగ్గా లేకపోతే... విమర్శకులు దీన్ని చీల్చి చెండాడేవారు. ఆ రేంజులో లాజిక్ లేనితనం ఉంది ఈ కథలో. అయితే, కామెడీ సినిమాల్లో లాజిక్ కన్నా మేజిక్ ముఖ్యం. అది ఫలించింది. ఫైనల్‌గా ఈ సినిమాలోని డైలాగ్‌లతో ముగిద్దాం- 'పాలకూర పప్పు... కామెడీలో తోపు', 'చింతకాయ రసం... జాతి రత్నాలు హాస్యం బీభత్సం'.

అమెరికా మార్కెట్ ఎప్పుడు పుంజుకుంటుందా అని ఇన్నాళ్లూ బాధపడ్డ తెలుగు ఫిల్మ్ మేకర్స్‌కి ఈ సినిమా సమాధానం ఇచ్చింది. అమెరికాలో మిలియన్ డాలర్ల వసూళ్ల దిశగా వెళ్తోంది.

### శ్రీకారం... సందేశం బాగున్నా

శర్వానంద్-ప్రియాంక మోహన్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాతో కిషోర్.బి దర్శకుడిగా పరిచయమయ్యాడు. శర్వానంద్ ఈ సినిమాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కనిపిస్తాడు. అయితే చిన్నప్పట్నుంచి తండ్రిని చూస్తూ వ్యవసాయంపై ఇష్టం పెంచుకుంటాడు. దీనికోసం తన జాబ్ కూడా వదిలేస్తాడు. ఇది నచ్చని తండ్రి రావురమేశ్, కొడుకుతో మాట్లాడ్డం మానేస్తాడు. ఉమ్మడి వ్యవసాయం కాన్సెప్ట్‌తో శర్వానంద్ తను అనుకున్నది సాధించాడా? అతడు ఎదుర్కొన్న సమస్యలేంటి? వ్యవసాయానికి అతడిచ్చిన నిర్వచనం ఏంటి? ఈ గ్యాప్‌లో అతడ్ని ఇష్టపడి వ్యవసాయం చేయడానికి వచ్చిన హీరోయిన్ కథ ఏమైంది? అనేది ఈ శ్రీకారం.

వ్యవసాయం కాన్సెప్ట్ తో సినిమాలు మనకు కొత్త కాదు. శ్రీకారంలో కూడా అదే కాన్సెప్ట్. కాకపోతే చెప్పాల్సిన విషయాన్ని కాస్త బలంగా చెప్పే ప్రయత్నం చేశాడు దర్శకుడు. అక్కడక్కడా కొన్ని మంచి సీన్స్ పడ్డాయి. కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా మిస్ అవ్వలేదు. శర్వానంద్, రావు రమేష్ నటన, డైలాగులు ఈ సినిమాకు ప్లస్‌పాయింట్స్ కాగా... సెకెండాఫ్, హీరో



హీరోయిన్ల లవ్‌స్టోరీ క్లిక్ కాకపోవడం మైనస్ పాయింట్స్.

ఇంగ్లీష్ సామెతలో చెప్పాలంటే ఓల్డ్ వైన్ ఇన్ న్యూ బాటిల్. కానీ కొన్నిసార్లు ఓల్డ్ వైన్ ఇన్ ఓల్డ్ బాటిల్‌గా కూడా అనిపిస్తోంది. అందుకే... మంచి మెసెజ్, మంచి ఇంటెన్స్‌తో తీసినప్పటికీ శ్రీకారం పూర్తిగా మెప్పించలేకపోయింది.

బాక్సాఫీస్ విషయానికి వస్తే ఫస్ట్ డే కలెక్షన్లు గట్టిగా వచ్చాయి. ఆ తర్వాత ఊపు లేదు. శర్వానంద్ కోరుకున్న బ్లాక్‌బస్టర్ మాత్రం దక్కలేదు. మన అమెరికా మార్కెట్‌లో ఆల్రెడీ ఫ్లాప్ అయింది.

### గాలి సంపత్... గాలి తీసేసింది

అరకులో జీవించే సాదాసీదా తండ్రికొడుకులు రాజేంద్రప్రసాద్-శ్రీవిష్ణు. రాజేంద్రప్రసాద్‌కు మాటలు రావు. నోరు తెలిస్తే ఫి..ఫి..ఫి అనే గాలి తప్ప ఇంకేదీ రాదు. కానీ ఇతడికి నటన అంటే ప్రాణం. తన సంపాదనతో కొడుకు కోసం ఏదైనా చేయాలనుకుంటాడు. కానీ అనుకోని కారణాల వల్ల రాజేంద్రప్రసాద్ వల్లే, శ్రీవిష్ణు లైఫ్ పాడయ్యే పరిస్థితి వస్తుంది. అలా విడిపోయిన తండ్రికొడుకులిద్దరూ కలుసుకున్నారా లేదా వాళ్లకు ఎదురైన సవాళ్లు ఏంటనేది స్టోరీ.

ఈ సినిమాలో ప్లస్సులు కంటే మైనస్సులే ఎక్కువ. హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ కుదరలేదు. పైగా సినిమాలో లాజిక్కులు మిస్సయ్యాయి. దీనికి తోడు కామెడీ ఆశించిన ప్రేక్షకులకు నిరాశ తప్పదు. ఔట్ డేటెడ్ కామెడీ సీన్లే ఎక్కువ కనిపిస్తాయి. ఈ సినిమాలో సెకండాఫ్ అంతా బావిలో పడ్డ రాజేంద్ర ప్రసాద్ బయటికి రావడం గురించే. మాట్లాడలేని రాజేంద్రప్రసాద్... ఎన్నో అడుగుల లోతున్న బావిలో పడి ఎలా బయటపడుతాడు? ఈ పాయింట్‌ని ఇంటరెస్టింగ్ గా మలిచి ఉంటే సినిమా ఆకట్టుకునేది. మరి దూరదర్శన్ కాలం ఆలోచనలతో నింపేశారు.

ఇన్ని మైనస్‌ల మధ్య రాజేంద్రప్రసాద్-శ్రీవిష్ణు మధ్య ఎమోషనల్ సీన్స్ మాత్రం పండాయి అని చెప్పొచ్చు. అనిల్ రావిపూడి ఈ సినిమాకి దర్శకుడు కాదు. కానీ అతనే ఈ సినిమాకి స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ పర్యవేక్షణ చేశాడు. అతనికి ఇది పెద్ద మైనస్. సినిమా అతిపెద్ద అపజయం.






# తెలుగు సినిమా అడ్వాన్స్ బుకింగ్!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల ఉప్పెనతో తెలుగు సినిమా వ్యాపారం పూర్తిగా కుదురుకున్నట్లే అని తేలింది. ఒక్క ఓవర్సీస్ మార్కెట్ తప్ప ఆంధ్ర, తెలంగాణలలో థియేటర్ల బిజినెస్ పునర్వైభవం చూస్తోంది. రాబోయే సినిమాలకు ఇది ఒక శుభసూచకం. అందుకే, వరుసగా సినిమాలు విడుదలకు క్యూ కడుతున్నాయి. నిర్మాతలు కూడా ఆర్నెళ్లు, ఏడాది ముందే తమ సినిమాల విడుదల తేదీలను ప్రకటిస్తున్నారు. ఎందుకంటే ముందే లాక్ చేసుకోకపోతే... థియేటర్లు కూడా దొరకవు. చాలా సినిమాలు ఒకదానితో ఒకటి పోటీ పడాల్సి వస్తుంది. మార్చి నెలలో అదే సీను కనిపిస్తోంది.



సినిమా ఈ వీకెండ్ విడుదల అవుతుందంటే... ఒక వారం ముందే అడ్వాన్స్ బుకింగ్‌లు ఉంటాయి. అయితే, ఇప్పుడు తెలుగు సినిమా పరిశ్రమలో విడుదల తేదీ విషయంలో అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్ నడుస్తోంది. నెక్స్ట్ ఇయర్ విడుదలయ్యే సినిమాలకు కూడా ఇప్పుడే డేట్స్ ఖరారు అయ్యాయి.

శివరాత్రి కానుకగా నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి. అంటే, ఒకేరోజు నాలుగు చిత్రాలు పోటీ పడతాయి. మార్చి 11న శర్వానంద్ హీరోగా రూపొందిన *శ్రీకారం*, కామెడీ మూవీ *జాతి రత్నాలు*, శ్రీవిష్ణు హీరోగా అనిల్ రావిపూడి నిర్మిస్తున్న *గాలి సంపత్*, కన్నడ అనువాద చిత్రం *రాబర్ట్* రిలీజ్ అవుతాయి. అదే నెలలో వస్తున్న ఇతర చిత్రాలు... లావణ్య త్రిపాఠి, కార్తికేయ జంటగా అల్లు అరవింద్ క్యాంప్ అందిస్తున్న *చావు కబురు చల్లగా*, మంచు విష్ణు హీరోగా నటించిన *మోసగాళ్లు*, నితిన్, కీర్తి సురేష్‌ల *రంగ్ దే*, రానా హీరోగా రూపొందిన పాన్ ఇండియా మూవీ *అరణ్య*.

ఏప్రిల్ నెల కూడా ముందే బుక్ అయింది. గోపీచంద్ (సీటీమార్, ఏప్రిల్ 2), కార్తీ (సుల్తాన్, ఏప్రిల్ 2), పవన్ కళ్యాణ్ (వకీల్ సాబ్, ఏప్రిల్ 9), నాగచైతన్య (లవ్ స్టోరీ, ఏప్రిల్ 16), నాని (టక్ జగదీష్, ఏప్రిల్ 23), రానా (విరాటపర్వం, ఏప్రిల్ 30), విశ్వక్‌సేన్ (పాగల్, ఏప్రిల్ 30) ఏప్రిల్ నెలలో బాక్సాఫీస్‌ని షేక్ చేసేందుకు రానున్నారు. ఏప్రిల్

నెలలోనే దాదాపు 300 కోట్ల వ్యాపారం జరగనుంది.

సాధారణంగా వేసవిలో పెద్ద హీరోల సినిమాలు ఎక్కువగా వస్తాయి. కానీ ఈసారి పెద్ద హీరోలతో పాటు మిడిల్ రేంజ్ హీరోలు కూడా డేట్స్ పంచుకున్నారు. మే నెలలో మాత్రం చిరంజీవి, రామ్‌చరణ్ కాంబినేషన్లో రూపొందుతోన్న ఫస్ట్ మూవీ ఆచార్య రానుంది. మే 13న ఈ సినిమా విడుదల అవుతుంది. ఈ ఒక్క సినిమాకే దాదాపు 200 కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా. అలాగే, వెంకటేష్ నటిస్తున్న నారప్ప కూడా చిరంజీవి సినిమా విడుదలైన మరుసటి రోజే లక్‌ని పరీక్షించుకుంటుంది.

నెలాఖరులో బాలయ్య, రవితేజ కూడా డేట్స్ లాక్ చేసుకున్నారు. బాలయ్య సినిమా బోయపాటి కాంబినేషన్లో  తెరకెక్కుతోంది. క్రాక్ సక్సెస్‌తో ఊపు మీదున్న రవితేజ ఖిలాడీని తీసుకొస్తున్నాడు. గతేడాది చివర్లో సోలో బ్రతుకే సో బెటర్ సో సో విజయాన్ని అందుకున్న సాయిధరమ్‌తేజ్ జూన్‌లో రిపబ్లిక్‌సినిమాతో అలరించనున్నాడు. ఏడాది కాలంగా విడుదల వాయిదా పడుతూ వస్తున్న అఖిల్ నాలుగో చిత్రం మోస్ట్ ఎలిజిబిల్ బ్యాచిలర్ జూన్ 19 డేట్ ఫ్రీజ్ చేసుకుంది.

### *సెకండాఫ్ అంతా పాన్ ఇండియా మంత్రం*

సినిమా సక్సెస్ కావాలన్నా, ఇయర్ ఎండ్ రిపోర్ట్ బావుండాలన్నా సెకండాఫ్ కీలకం. గతేడాది స్టార్టింగ్ అద్భుతం, ఆ తర్వాత అంతా నష్టమే. ఈ ఏడాది ప్రారంభం అదుర్స్... సెకండాఫ్ కూడా అలాగే ఉండనుంది. అసలైన పెద్ద సినిమాలన్నీ జులై నుంచి మొదలవుతున్నాయి.  2021కి జులై నెల బిగ్గెస్ట్ మంత్ కానుంది. ఎందుకంటే రెండు పాన్ ఇండియా చిత్రాలు బరిలో ఉండనున్నాయి. కన్నడ హీరో యష్-దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వచ్చిన కేజీఎఫ్ ఎంత సంచలనం సృష్టించిందో చెప్పక్కర్లేదు. ఇప్పుడు దాని సీక్వెల్ కెజీఎఫ్ *2* జులై 16ని తన రిలీజ్ డేట్‌గా లాక్ చేసుకుంది.






### *రాధే శ్యామ్, కెజిఎఫ్ 2, పుష్ప!*

కెజిఎఫ్ *2* వరల్డ్ వైడ్‌గా భారీ ఎత్తున విడుదల అవుతుంది. మన తెలుగునాట ఈ సినిమాకి దాదాపు 80 కోట్ల వ్యాపారం జరుగుతోంది. అంత పెద్ద మూవీ ఇది. అందుకే, ఈ సినిమా విడుదలకు ఒక వారం ముందు, ఆ తర్వాత మరో సినిమా లాక్ కాలేదు. జులై నెల స్టార్టింగ్ లోనే అడివి శేష్ తన తొలి పాన్ ఇండియా సినిమాని తీసుకొస్తున్నాడు. ఆ తర్వాత కెజిఎఫ్ *2* వస్తుంది. నెలాఖరులో ప్రభాస్ వస్తున్నాడు. జులై మొత్తం ఈ మూడు చిత్రాలే.

అసలైన భారీ తెలుగు మూవీ మాత్రం... ప్రభాస్, పూజ హెగ్డే నటిస్తున్న రాధేశ్యామ్. సాహో సినిమా



పరాజయం పాలైనా కూడా ఈ సినిమాకి క్రేజ్ ఉంది. బిజినెస్ భారీగా జరుగుతోంది. జులై 30న *రాధేశ్యామ్* తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతుంది. ఇక అల్లు అర్జున్- సుకుమార్ కాంబినేషన్ లో *పుష్ప* రూపొందుతోంది. అది కూడా పాన్ ఇండియా చిత్రమే. అల్లు అర్జున్‌కి ఇంతవరకు పాన్-ఇండియా క్రేజ్ లేదు. అయితే, *అల వైకుంఠపురంలో* సినిమా తర్వాత తనకి అన్ని భాషల్లో ఒక గుర్తింపు దక్కింది అని బన్నీ భావిస్తున్నాడు. దాన్ని మరింత పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నమే ఇది.

విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాధ్, కరణ్ జోహార్‌తో కలిసి తీస్తున్న మూవీ... *లైగర్.* ఇది సెప్టెంబర్ 9న రానుంది. విజయ్ దేవరకొండ అపజయాలతో సతమతం అవుతున్నాడు. *గీత గోవిందం* తర్వాత ఉన్న క్రేజు లేదు. కానీ ఈ సినిమాతో మళ్లీ ట్రాక్‌లోకి రాగలనని భావిస్తున్నాడు.

## అన్నిటి కన్నా బిగ్గెస్ట్ ఆర్.ఆర్.ఆర్.


2021లో విడుదల అయ్యే అతిపెద్ద మూవీ... *ఆర్.ఆర్.ఆర్.* ది బాప్ ఆఫ్ అల్ బిగ్గిస ఇదే. ఎన్టీఆర్, రామ్‌చరణ్ ఫస్ట్ టైం కలిసి నటించడం ఒక ఆకర్షణ. అసలైన క్రేజ్ మాత్రం... రాజమౌళి బ్రాండ్ నేమ్. ప్రస్తుతం ఇండియాలో నెంబర్ వన్ డైరెక్టర్... ఎస్.ఎస్. రాజమౌళి. ఆయన సినిమా అంటే... ఉండే క్రేజ్ వేరు. హీరో ఎవరైనా... అది రాజమౌళి మూవీగా ప్రమోట్ అవుతుంది. దానికితోడు ఇద్దరు టాప్ స్టార్స్ ఉన్నారు. అలియా భట్ ఉంది, అజయ్ దేవగణ్ ఉన్నాడు. అందుకే ఈ సినిమా మీదే 500 కోట్ల వ్యాపారం జరగనుంది. దసరా పండుగని టార్గెట్ చేస్తూ అక్టోబర్ 13న విడుదల కానుంది *ఆర్.ఆర్.ఆర్.* ఈ సినిమాకి అటు, ఇటుగా రెండు వారాలు ఏ సినిమాలు పోటీలో లేవు. అది *ఆర్.ఆర్.ఆర్.* కున్న క్రేజ్.

ఈ పెద్ద సినిమాలే కాకుండా మీడియం రేంజ్ సినిమాలు మరికొన్ని సెకండాఫ్‌లో రావడానికి డేట్స్ లాక్ చేసుకున్నాయి. శర్వానంద్, సిద్ధార్థ్‌ల *మహా సముద్రం* (ఆగస్ట్ 19), వెంకటేష్, వరుణ్‌తేజ్ కాంబినేషన్ మూవీ *ఎఫ్-3* (ఆగస్టు 27), గోపీచంద్-మారుతిల *పక్కా కమర్షియల్* (అక్టోబర్ 1) కూడా డేట్స్ ప్రకటించాయి. పవన్‌కళ్యాణ్-రానా కాంబినేషన్‌లో వస్తున్న *అయ్యప్పన్ కోషియం* రీమేక్‌కి ఇంకా డేట్ కుదరలేదు. రజినీకాంత్ నటిస్తున్న *అన్నత్తే* దీపావళి కానుకగా నవంబర్ 4న రిలీజ్ కానుంది.

ఇక వచ్చే ఏడాది సంక్రాంతికి నా సినిమా ఉందంటూ మహేష్ బాబు తన *సర్కారు వారి పాట* డేట్‌ని ఆల్రెడీ అనౌన్స్ చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఏడాది ముందే డేట్‌ని ఫ్రీజ్ చేసుకోవడం అంటే ట్రెండ్ ఎలా ఉందో అర్థం అవుతోంది.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io